http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

శనివారం 21 మార్చి 2026

పేజీలు : 5  వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.


ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828



## అధికార మార్పునకు కేరళ ప్రజలు సిద్ధం

- ఎన్నికల వేళ రాహుల్ గాంధీ
- త్వరలో కేరళలో అసెంబ్లీ ఎన్నికలు
- రాష్ట్ర ప్రజలనుద్దేశించి కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ పోస్ట్
- అధికార మార్పునకు కేరళ ఓటర్లు సిద్ధంగా ఉన్నారని వ్యాఖ్యలు



## ఆన్‌లైన్ జూదానికి చెక్...

- మరో 300 యాప్‌లు, వెబ్‌సైట్లపై కేంద్రం వేటు
- 'ఆన్‌లైన్ గేమింగ్ అథారిటీ ఆఫ్ ఇండియా'ను కూడా ఏర్పాటు
- బ్లాక్ చేసిన వాటిలో ఆన్‌లైన్ స్పోర్ట్స్ బెట్టింగ్ ప్లాట్‌ఫామ్‌లు, రౌలెట్, స్లాట్స్ వంటివి అందించే ఆన్‌లైన్ క్యాసినోలు, బెట్టింగ్ ఎక్స్ఛేంజ్‌లు



# సంక్షేమానికి పెద్దపీట

మొత్తం రూ.3,24,234 కోట్లతో రాష్ట్ర పద్దు

తెలంగాణ శాసనసభలో వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



- మూలధన వ్యయం – రూ.47,267 కోట్లు
- మొత్తం రెవెన్యూ ఆదాయం – రూ.2,41,263 కోట్లు
- రాష్ట్ర పన్ను ఆదాయం – రూ.1,48,185 కోట్లు
- పన్నేతర ఆదాయం – రూ.35,730 కోట్లు
- గ్రాంట్లు – రూ.24,166 కోట్లు
- మొత్తం మూలధన ఆదాయం – రూ.82,870 కోట్లు



### కొత్తగా 2లక్షల మందికి పింఛన్లు, 5లక్షల బీమా

కొత్త పథకాలను ప్రస్తావించిన ఆర్థిక మంత్రి

అర్హులైన 2 లక్షల మందికి నూతన పింఛన్లను మంజూరు చేయనున్నట్లు ప్రకటన





## ఇండస్ట్రియల్ డీజిల్ ధరల మోత...

- లీటర్ పై ఏకంగా రూ.22 పెంపు
- ఈ పెంపుతో లీటరు ఇండస్ట్రియల్ డీజిల్ ధర రూ.87.57 నుంచి రూ.109.59కి చేరింది.
- ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ) కూడా తన ధరలను సవరించింది
- ఈ భారం పరోక్షంగా రవాణా, ఇతర వ్యాపార కార్యకలాపాలపై పడి చివరికి నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలకు దారితీస్తుంది

## ఆందోళనతో ఎల్‌పీజీ బుకింగ్స్ చేసుకోవడం తగ్గిపోయింది



- దేశవ్యాప్తంగా సరిపడా స్టాక్ : కేంద్రం
- గురువారం కేవలం 55 లక్షల ఎల్‌పీజీ సిలిండర్ల బుకింగ్
- ప్రీమియం కేటగిరీ పెట్రోలు ధరల పెంపు ఎల్‌పీజీ ఉత్పత్తిని 40 శాతానికిపైగా పెంచాం
- కేంద్రం కీలక వ్యాఖ్యలు

## నర్సరీ నుంచి ఇంటర్ వరకూ
# ఒకే విద్యా విధానం!

- కమిషన్ నివేదికే ఫైనల్ కాదు
- విద్యావ్యవస్థలో సమూలంగా మార్పులు తెస్తున్నాం
- ఇవాళ ప్రవేశపెట్టిన పద్దు, ఫ్యూచరిస్టిక్ బడ్జెట్
- అల్లుడు, కుమారుడు కలిసి కేసీఆర్‌ను గృహనిర్బంధం చేశారు
- చిట్ చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్

ఇవాళ ప్రవేశపెట్టిన బడ్జెట్ భవిష్యత్తుకే మైలురాయి వంటిదని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రైజింగ్ విజన్ లక్ష్యానికి బడ్జెట్‌లో పెద్ద పీట వేశామని, అన్ని రంగాలు, అన్ని వర్గాలకు నిధులు కేటాయించామని తెలిపారు. జూన్ నుంచి ప్రతి కుటుంబానికి ఇందిరా కుటుంబ జీవిత బీమా ద్వారా రూ.5 లక్షల పరిహారం ఇస్తామన్నారు. విద్యారంగ సంస్కరణల కు, ప్రజారోగ్య సంరక్షణకు అధిక నిధులు కేటాయించా మన్నారు. విలేకరులతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన ముచ్చటించారు. జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా రాష్ట్ర విద్యావిధానంలో మార్పులుంటాయని చెప్పారు. ప్రీ ప్రైమరీ నుంచి ప్లస్ టూ వరకు ఒకేచోట చదివేలా విద్యావిధా నం ఉంటుందన్నారు. విద్యావ్యవస్థలో సమూలంగా మార్పులు తెస్తున్నామని, వాటిపై కమిటీ అధ్యయనం చేస్తోందని తెలిపారు. విద్యావ్యవస్థలో మార్పులపై కమిషన్ నివేదికే ఫైనల్ కాదని చెప్పారు. జాతీయస్థాయి అధ్యయనం - మిగతా3లో

# తెలంగాణ మరో శ్రీలంక కాబోతోంది

- బీజేపీ ఎంపీ, కేంద్ర మంత్రి బండి సంజయ్
- చిప్ప చేతికిచ్చే పాలన కాంగ్రెస్‌ది. మనది బిచ్చపు బతుకులేనా.?
- ఇది ప్రజలను వంచించే బడ్జెట్.
- అంకెల ఆర్భాటాలు, కేటాయింపుల ప్రగల్భాలే తప్ప ఒరిగేదేమీ లేదు



కరీంనగర్

తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌పై బీజేపీ ఎంపీ, కేంద్ర మంత్రి బండి సంజయ్ పెదవి విరిచారు. తెలంగాణ మరో శ్రీలంక కాబోతోందంటూ విమర్శించారు బండి సంజయ్. ' చిప్ప చేతికిచ్చే పాలన కాంగ్రెస్‌ది. మనది బిచ్చపు బతుకులేనా...?, ఇప్పుడు తెలంగాణా సమాజం ఆలోచించాల్సిన సమయం.. ఇది ప్రజలను వంచించే బడ్జెట్. అంకెల ఆర్భాటాలు, కేటాయింపుల ప్రగల్భాలే తప్ప ఒరిగేదేమీ లేదు. రైతుభరోసా విషయంలో - మిగతా3లో



## బెంగాల్ ప్రజలకు దీదీ 10 హామీలు

- టీఎంసీ మేనిఫెస్టోను విడుదల చేసిన మమతా బెనర్జీ
- బెంగాల్ ఎన్నికలు 2026 – టీఎంసీ మేనిఫెస్టోలోని 10 హామీలివే!

## ఇప్పుడు జరుగుతున్న యుద్ధాన్ని భారత్ ఆపగలదు

- ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్
- ప్రపంచంలో పెరుగుతున్న అస్థిరత, ఘర్షణల నేపథ్యంలో శాంతి కోసం ప్రపంచ దేశాలు భారత్ వైపు చూస్తున్నాయి
- ప్రస్తుతం అంతర్జాతీయ వ్యవహారాల్లో 'బలవంతుడిదే రాజ్యం' అనే నీతి నడుస్తోంది



# ‘బంగాల్ ప్రజలకు దీదీ 10 హామీలు’



బంగాల్ అసెంబ్లీ ఎన్నికల కోసం తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ) పార్టీ మేనిఫెస్టోను సీఎం మమతా బెనర్జీ విడుదల చేశారు. ‘బంగాల్ ప్రజలకు దీదీ 10 హామీలు’ శీర్షికన ఈ మేనిఫెస్టో బుక్‌లెట్‌ను రూపొందించారు. ఈసందర్భంగా శుక్రవారం కోల్‌కతాలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మమతా బెనర్జీ కీలక వ్యాఖ్యలు చేశారు. తమ మేనిఫెస్టో ప్రజా కేంద్రకంగా ఉంటుందని ప్రకటించారు. బంగాల్‌లోకి కేంద్ర ప్రభుత్వ జోక్యాన్ని అడ్డుకోవడం, బంగాల్ ఉనికిని కాపాడటం తమ పార్టీ లక్ష్యాలని ఆమె వెల్లడించారు. బంగాల్ ఎన్నికల తర్వాత నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజెన్స్ (ఎన్‌ఆర్‌సీ), జన గణన పేర్లతో ప్రజల పౌరసత్వాలను లాక్కునే యత్నాన్ని కేంద్ర ప్రభుత్వం చేస్తుందని దీదీ ఆరోపించారు. ఇలాంటి విషయాల్లో అప్రమత్తంగా ఉండాలని ప్రజలను ఆమె కోరారు.

**టీఎంసీ మేనిఫెస్టోలోని 10 హామీలివే!**

లక్ష్మీర్ భండార్ స్కీం ద్వారా మహిళలకు ప్రతినెలా అందించే ఆర్థిక సహాయం మరో రూ.500 పెంపు. ఈ ఎన్నికల్లో టీఎంసీ గెలిస్తే, లక్ష్మీర్ భండార్ స్కీం ద్వారా జనరల్ కేటగిరీ మహిళలకు ప్రతినెలా రూ.1,500, ఎస్సీ,ఎస్టీ మహిళలకు ప్రతినెలా రూ.1,700 సాయం.

నిరుద్యోగ యువతకు బంగ్లార్ యుబ సాథీ స్కీం ద్వారా ప్రతినెలా రూ.1,500 భత్యాన్ని అందించడాన్ని కొనసాగిస్తారు.

రైతులు, కౌలు రైతులకు చేయూతను అందించడానికి రూ.30వేల కోట్లతో వ్యవసాయ బడ్జెట్

ప్రతీ కుటుంబానికి పక్కా ఇళ్ల నిర్మాణం

అన్ని ఇళ్లకు పైప్‌లైన్ల ద్వారా రక్షిత మంచినీటి సరఫరా

ఆరోగ్య సంరక్షణ సేవలను ఇంటింటికి తీసుకెళ్లేందుకు ప్రతి ఏటా దువారే చికిత్సా క్యాంపుల నిర్వహణ

ప్రభుత్వ పాఠశాలల్లో అత్యాధునిక మౌలిక సదుపాయాల కల్పన

తూర్పు భారతదేశంలో ట్రేడ్ హబ్‌గా బంగాల్ రాష్ట్రాన్ని తీర్చిదిద్దడం, ఇందుకోసం ఆధునిక రవాణా వసతుల కల్పన, గ్లోబల్ ట్రేడ్ సెంటర్ నిర్మాణం.

వృద్ధాప్య పెన్షన్లను ఇవ్వడాన్ని కొనసాగిస్తూనే, వాటిని మరింత మందికి మంజూరు చేయడం.

బంగాల్ రాష్ట్రంలో ఏడు కొత్త జిల్లాల ఏర్పాటు, పట్టణ స్థానిక సంస్థల పరిధిలో విస్తరణ చేయడం.

సంతోషపు వెలుగులు ప్రతీ ఇంటికి చేరాలి!

“నేను బంగాల్ ప్రజలకు 10 హామీలను ఇస్తున్నాను. తప్పకుండా వీటిని రాబోయే ఐదేళ్ల పాటు అమలు చేస్తాను. రాష్ట్రంలోని గడపగడపకు నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ సేవలను చేరుస్తాను. ఇందుకోసం ప్రతీ బ్లాక్ పరిధిలో దువారే చికిత్సా క్యాంపులను ఏర్పాటు చేస్తాం. బంగాల్ రాష్ట్ర అభివృద్ధి చక్రాలు ఎలాంటి అంతరాయం లేకుండా తిరిగేందుకు దోహదం చేసేలా మా మేనిఫెస్టోను రూపొందించాం. సంతోషపు వెలుగులు బంగాల్‌లోని ప్రతీ ఇంటికి చేరాలి అనేది మా లక్ష్యం” అని ఈసందర్భంగా విలేకరుల సమావేశంలో సీఎం మమతా బెనర్జీ తెలిపారు.

**బంగాల్‌లో అనధికారిక రాష్ట్రపతి పాలన**

“ఈ ఎన్నికల్లో బీజేపీకి అనుకూల వాతావరణాన్ని సృష్టించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వ అధికారుల బదిలీ ప్రక్రియను ఈసీ చేస్తోంది. ఎన్నికలకు ముందు రాష్ట్రంలోకి డబ్బు, ఆయుధాలను తరలించేందుకు, బీజేపీ సూచనల మేరకు అధికారులను ఈసీ బదిలీ చేస్తోంది. ఈసీ చర్యలన్నీ చూస్తుంటే, బంగాల్‌లో అనధికారిక రాష్ట్రపతి పాలనను అమలు చేస్తున్నట్లుగా అనిపిస్తోంది. ఈసీ, కేంద్ర ప్రభుత్వం కలిసి ఈ పరిస్థితిని సృష్టించాయి. ఎన్నికల్లో ఓటమి తప్పదనే విషయాన్ని గ్రహించబట్టే బీజేపీ ఇవన్నీ చేయిస్తోంది. ఇలా చేయడం సిగ్గుచేటు. అధికారుల బదిలీలకు ఒక పరిమితి అనేది ఉంటుంది. కానీ ఈసారి అన్ని శాఖల ఆఫీసర్లను ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారు. ఇలాంటప్పుడు ఒకవేళ ప్రజలకు రేషన్ సరుకులు అందకుంటే, వాళ్లు ఎవరి దగ్గరకు వెళ్లాలి? ఇప్పుడు ఎన్నికల పరిశీలకులుగా నియమితులైన వాళ్లకు ఈ రాష్ట్రం కానీ, క్షేత్రస్థాయి పరిస్థితులు కానీ తెలియవు” అని సీఎం మమతా బెనర్జీ పేర్కొన్నారు.

**10 లక్షల మంది పేర్లు ఓటర్ల జాబితాల నుంచి తొలగింపు**

“ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో ప్రత్యేకించి ఒక నిర్దిష్ట సామాజిక వర్గం ప్రజలను వివక్షాపూరితంగా టార్గెట్ చేస్తున్నారు. దాదాపు 60 లక్షల మంది ఎస్ఐఆర్ దరఖాస్తులపై విచారణ జరపగా, 22 లక్షల దరఖాస్తులనే ఆమోదించారని నేను విన్నాను. ఇంచుమించు 10 లక్షల మంది పేర్లను ఓటర్ల జాబితాల నుంచి తొలగించారట. ఈ గణాంకాలను క్రాస్ చెక్ చేయాల్సి ఉంది” అని సీఎం మమతా బెనర్జీ చెప్పారు.

**బీజేపీకి ప్రయోజనం చేకూర్చేలా ‘పునర్విభజన’**

“వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి ప్రయోజనం చేకూర్చేలా, రాష్ట్రంలో లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన చేసేందుకు కేంద్ర ప్రభుత్వం, కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) కుట్రపన్నాయి. ఈ ఎన్నికల తర్వాతే లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియను మొదలుపెట్టే అవకాశాలు ఉన్నాయి. ఆ ప్రక్రియ జరిగితే రాజకీయ ప్రాతినిధ్య గణాంకాలు మారిపోతాయి. వచ్చే ఎన్నికల్లో బీజేపీని కేంద్రంలో అధికారంలోకి రానివ్వం. ప్రభుత్వ రంగ సంస్థలను బలహీనపర్చడం, పారిశ్రామికవేత్తలకు ప్రయోజనాలను చేకూర్చడాన్నే బీజేపీ పనిగా పెట్టుకుంది. రైల్వేలు, ఇతర ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేసే ప్రక్రియను మొదలుపెట్టింది. భారతదేశాన్ని లూటీ చేసి విదేశాలకు పారిపోయిన వాళ్లకూ ప్రభుత్వరంగ సంస్థలను అప్పగించే యత్నాలు జరుగుతున్నాయి. బీజేపీ రాజకీయ టార్గెట్‌లో బంగాల్ ఉంది. దేశంలో బలమైన రాష్ట్రంగా బంగాల్ ఉండాలని ఆ పార్టీ కోరుకోవడం లేదు. బీజేపీకి తగిన గుణపాఠం చెప్పేందుకు ఈ ఎన్నికలే సరైన సమయం. ఈ దేశాన్ని మనం మోదీ నుంచి కాపాడాలి. బంగాల్ ప్రజలు తప్పకుండా బీజేపీకి ధీటైన సమాధానాన్ని ఇస్తారు” అని టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ తెలిపారు.

**సీఎం లెటర్ హెడ్‌ను వాడినందుకు మమతపై చర్యలు తీసుకోవాలి : సువేందు**

రాజకీయ ప్రత్యుత్తరాల కోసం సీఎం లెటర్ హెడ్‌ను వినియోగించడం ద్వారా ఎన్నికల కోడ్‌ను సీఎం మమతా బెనర్జీ ఉల్లంఘించారని విపక్ష నేత (బీజేపీ) సువేందు అధికారి ఆరోపించారు. ఆమెపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఈసీని ఆయన డిమాండ్ చేశారు. శుక్రవారం పూర్వ మెదినీపూర్ పరిధిలోని మహిసాదల్ పట్టణంలో విలేకరుల సమావేశంలో సువేందు అధికారి మాట్లాడారు. గురువారం రోజు కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌కు సీఎం లెటర్ హెడ్‌తో మమతా బెనర్జీ రాసిన లేఖపై ఆయన మండిపడ్డారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చాక ప్రభుత్వ పాలనాపరమైన విధులు, పార్టీ రాజకీయాలను ఏకకాలంలో వినియోగించడం కుదరదన్నారు. సీఎం లెటర్ హెడ్‌ను కూడా వినియోగించకూడదని సువేందు అధికారి తెలిపారు. కావాలంటే టీఎంసీ పార్టీ లెటర్ హెడ్‌పై మమతా బెనర్జీ ఏదైనా, ఎంతైనా రాసుకోవచ్చని సూచించారు.

**ఈసీకి సువేందు ప్రశ్నలు**

రాష్ట్రంలోని బహిరంగ ప్రదేశాల్లో మమతా బెనర్జీ ఫొటోలతో ఉన్న ప్రభుత్వ హోర్డింగ్‌లు, ఫొటోగ్రాఫ్‌లు, బిల్ బోర్డులను తొలగించాలని ఎన్నికల సంఘాన్ని సువేందు అధికారి కోరారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినా, చాలాచోట్ల అవి అలాగే ఉన్నాయన్నారు. ఇంకా వాటిని ఎందుకు తొలగించలేదని, ఏ భయంతో మమతా బెనర్జీకి ఈసీ ఈ అవకాశాలన్నీ ఇస్తోందని ఆయన ప్రశ్నించారు. టీఎంసీ అభ్యర్థుల జాబితాలో రేప్ అభియోగాలు ఉన్నవారు, ఏళ్లతరబడి జైలుకు వెళ్లొచ్చిన వారి పేర్లు ఉన్నాయన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇలాంటి అభ్యర్థుల జాబితాను ఏ పార్టీ కూడా విడుదల చేయలేదని సువేందు విమర్శించారు. అభ్యర్థుల ఎంపికపై టీఎంసీలో అంతర్గత అసమ్మతి ఉందన్నారు. బీజేపీ అభ్యర్థుల్లో 50 శాతం మంది క్షేత్రస్థాయి కార్యకర్తలే అని ఆయన తెలిపారు.

# ఆందోళనతో ఎల్‌పీజీ బుకింగ్స్ చేసుకోవడం తగ్గిపోయింది



ప్రజలు ఆందోళనతో ఎల్‌పీజీ వంటగ్యాస్ సిలిండర్లను బుక్ చేసుకోవడం తగ్గిపోయిందని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు శాఖ వెల్లడించింది. గురువారం రోజు కేవలం 55 లక్షల ఎల్‌పీజీ సిలిండర్లనే బుక్ చేసుకున్నారని తెలిపింది. శుక్రవారం కేంద్ర మంత్రిత్వ శాఖల సంయుక్త విలేకరుల సమావేశంలో ఈవివరాలను పెట్రోలియం, సహజ వాయువు శాఖ జాయింట్ సెక్రెటరీ సుజాత శర్మ చెప్పారు. దేశవ్యాప్తంగా ఎల్‌పీజీ వంటగ్యాస్ సిలిండర్ల సప్లైలో ఎలాంటి కొరతా లేదని ఆమె తేల్చి చెప్పారు. భారతదేశ అవసరాలకు సరిపడా ఎల్‌పీజీ వంటగ్యాస్ నిల్వలు ఉన్నాయని, ఏ ఒక్క వంటగ్యాస్ సప్లై ఏజెన్సీలోనూ స్టాక్ అయిపోవడం అనేది జరగలేదన్నారు. అయితే ఇప్పటికీ ఎల్‌పీజీ అంశం కొంత ఆందోళనకరంగానే ఉందని సుజాత శర్మ పేర్కొన్నారు.

**గతవారం 11,300 టన్నుల కమర్షియల్ సిలిండర్ల సప్లై**

“పశ్చిమాసియా యుద్ధం మొదలు కావడానికి ముందు దేశంలో రోజూ సగటున 50 లక్షల నుంచి 55 లక్షల ఎల్‌పీజీ వంటగ్యాస్ సిలిండర్లు బుక్ అయ్యేవి. వంటగ్యాస్ కొరత ఏర్పడుతుందనే ఆందోళనతో ప్రజలు మార్చి 13న ఏకంగా 87.7 లక్షల సిలిండర్లను బుక్ చేసుకున్నారు. కానీ ఈవిధమైన ప్యానిక్ బుకింగ్ తగ్గిపోయి, గురువారం నాటికి 55 లక్షలకు చేరింది. గత రెండువారాల వ్యవధిలో దేశంలో ఎల్‌పీజీ వంటగ్యాస్ ఉత్పత్తిని 40 శాతానికిపైగా పెంచాం. పశ్చిమాసియా యుద్ధం మొదలైన తొలినాళ్లలో వాణిజ్య సిలిండర్ల సప్లైను కొన్నిరోజులు ఆపాం. కానీ ఆ తర్వాత వాణిజ్య సిలిండర్ల కస్టమర్ల గ్యాస్ అవసరాలను ఐదోవంతు మేర తీర్చడం మొదలుపెట్టాం. గతవారం రోజుల వ్యవధిలో వాణిజ్య సిలిండర్ల కస్టమర్లకు 11,300 టన్నుల కమర్షియల్ ఎల్‌పీజీ సిలిండర్లను సప్లై చేశాం. ఈనేపథ్యంలో దేశంలోని 15 ప్రాంతాల్లో 13,700 మంది కొత్తగా పీఎన్‌జీ పైప్డ్ నేచురల్ గ్యాస్ కనెక్షన్లు తీసుకున్నారు. మరో 7వేల మంది వాణిజ్య ఎల్‌పీజీ సిలిండర్ల కస్టమర్లు కూడా పీఎన్‌జీ గ్యాస్ కనెక్షన్లకు మారిపోయారు” అని సుజాత శర్మ వెల్లడించారు.

**ప్రీమియం కేటగిరీ పెట్రోలు ధరల పెంపు**

“ఎల్‌పీజీ సిలిండర్ల కొనుగోలుకు డోర్ డెలివరీ సిస్టమ్ లాంటి సరైన మార్గాలనే కస్టమర్లు అనుసరించాలి. ప్రీమియం కేటగిరీ పెట్రోలు ధరలు మాత్రమే పెరిగాయి. ఈమేరకు ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు నిర్ణయాన్ని తీసుకున్నాయి. సాధారణ పెట్రోలు, డీజిల్ ధరలు మారలేదు” అని సుజాత శర్మ స్పష్టం చేశారు.

**ఒక్కరోజే దేశవ్యాప్తంగా 4,500 సోదాలు**

“ప్రస్తుత పరిస్థితుల్లో గ్యాస్‌ను వినియోగించే కస్టమర్ల వైఖరిలో చాలా మార్పు వచ్చింది. 7.5 లక్షల మంది ఎల్‌పీజీ యూజర్లు పీఎన్‌జీ పైప్డ్ గ్యాస్‌కు మారిపోయారు. ఇంధన సప్లైలను పర్యవేక్షించేందుకు దేశవ్యాప్తంగా పర్యవేక్షణా యంత్రాంగాలను బలోపేతం చేశాం. 32 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో కంట్రోల్ రూంలు, జిల్లా మానిటరింగ్ కమిటీలను ఏర్పాటు చేశారు. ఇంధన సరఫరాలో అవకతవకలను అడ్డుకునేందుకు కఠినమైన చర్యలను తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా గురువారం ఒక్కరోజే దేశవ్యాప్తంగా 4,500 సోదాలు నిర్వహించారు. ఒక్క ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోనే 1100 రైడ్స్ చేశారు. దేశంలోని ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు (ఓఎంసీ) 1800 ఆకస్మిక తనిఖీలను నిర్వహించాయి” అని పెట్రోలియం, సహజ వాయువు శాఖ జాయింట్ సెక్రెటరీ సుజాత శర్మ తెలిపారు.

**చమురు, ఎల్‌పీజీ సప్లైలకు ఆ మినహాయింపు**

ఎల్‌పీజీ వంటగ్యాస్, ముడి చమురు సప్లైలకు ఊరటనిచ్చే చర్యలను చేపడుతున్నట్లు కేంద్ర నౌకాయాన శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేశ్ కుమార్ సిన్హా తెలిపారు. ఇందులో భాగంగా ముడి చమురు, ఎల్‌పీజీ సప్లైలకు మార్చి 14 నుంచి 31 వరకు గ్రౌండ్ ఛార్జీలు, రీఫర్ ఛార్జీల నుంచి మినహాయింపును కల్పిస్తూ న్యూ మంగళూర్ పోర్టు నోటిఫికేషన్ జారీ చేసిందన్నారు.

**గల్ఫ్‌లో ఆరుగురు భారతీయుల మృతి : విదేశాంగ శాఖ**

పశ్చిమాసియా యుద్ధం వల్ల గల్ఫ్ దేశాల్లో ఇప్పటివరకు ఆరుగురు భారతీయులు చనిపోగా, ఒకరి ఆచూకీ గల్లంతైందని విదేశాంగ శాఖ అదనపు కార్యదర్శి (గల్ఫ్) అసీమ్ ఆర్ మహాజన్ శుక్రవారం వెల్లడించారు. చనిపోయిన భారతీయుల భౌతిక కాయాలను వీలైనంత త్వరగా దేశానికి తీసుకొచ్చేందుకు, ఆయా దేశాల అధికార వర్గాలతో అక్కడి భారత ఎంబసీలు సమన్వయం చేసుకుంటున్నాయని ఆయన తెలిపారు. ఆచూకీ గల్లంతైన భారతీయుడిని గుర్తించే దిశగానూ ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. సౌదీ అరేబియా, ఒమన్, ఇరాక్, యూఏఈలలోని భారత ఎంబసీలు ఈ అంశాలపై పూర్తి ఫోకస్ పెట్టాయని అసీమ్ ఆర్ మహాజన్ చెప్పారు.

**3 లక్షల మంది భారతీయులు తిరిగొచ్చేశారు**

గల్ఫ్ దేశాల నుంచి విమాన సర్వీసులు క్రమంగా పెరుగుతున్నాయని, పెద్దసంఖ్యలో భారతీయులు అక్కడి నుంచి స్వదేశానికి వస్తున్నారన్నారు. ఫిబ్రవరి 28న పశ్చిమాసియా సైనిక ఘర్షణ మొదలైనప్పటి నుంచి ఇప్పటివరకు దాదాపు 3 లక్షల మంది భారతీయులు గల్ఫ్ దేశాల నుంచి వచ్చేశారని ఆయన పేర్కొన్నారు. కానీ ఇప్పటికీ యూఏఈ నుంచి భద్రతా పరిస్థితుల ప్రాతిపదికన పరిమిత స్థాయిలోనే నాన్ షెడ్యూల్డ్ విమాన సర్వీసులను నడుపుతున్నారని అసీమ్ ఆర్ మహాజన్ తెలిపారు. శుక్రవారం రోజు దాదాపు 90 విమానాలు యూఏఈలోని వివిధ ఎయిర్‌పోర్టుల నుంచి భారత్‌కు వచ్చే అవకాశం ఉందన్నారు. ఇక ఒమన్, సౌదీ అరేబియాల నుంచి భారత్‌కు విమాన సర్వీసులు కొనసాగుతున్నాయని, ఖతర్ గగనతలం పాక్షికంగా తెరుచుకుందని పేర్కొన్నారు. శుక్రవారం రోజు భారత్‌కు 10 నాన్ షెడ్యూల్డ్ విమాన సర్వీసులను ఖతర్ ఎయిర్‌వేస్ నడిపే అవకాశాలు ఉన్నాయని ఆయన చెప్పారు.

**తెరుచుకోని కువైట్, బహ్రెయిన్ గగనతలాలు**

ఇప్పటికీ కువైట్, బహ్రెయిన్ గగనతలాలు మూసివేసి ఉన్నాయన్నారు. కువైట్ ఎయిర్ వేస్ సౌదీ అరేబియాలోని అల్ ఖైసుమా హఫర్ అల్ బాతిన్ ఎయిర్‌పోర్టు నుంచి భారత్‌లోని కొచ్చికి శుక్రవారం తొలి విమాన సర్వీసును నడిపే అవకాశం ఉందని అసీమ్ ఆర్ మహాజన్ తెలిపారు. బహ్రెయిన్‌కు చెందిన గల్ఫ్ ఎయిర్ సైతం సౌదీ అరేబియాలోని దమ్మమ్‌లో ఉన్న కింగ్ ఫహద్ అంతర్జాతీయ ఎయిర్‌పోర్టు నుంచి భారత్‌కు విమాన సర్వీసులను కొనసాగిస్తుందన్నారు.

## ఇండస్ట్రియల్ డీజిల్ ధరల మోత...




అంతర్జాతీయంగా నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు దేశీయ ఇంధన ధరలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ఇరాన్, ఇజ్రాయెల్–అమెరికా మధ్య యుద్ధ వాతావరణం కారణంగా క్రూడ్ ఆయిల్ ధరలు భగ్గుమనడంతో, చమురు మార్కెటింగ్ కంపెనీలు ధరలను భారీగా పెంచాయి. ముఖ్యంగా పరిశ్రమల్లో వాడే బల్క్ డీజిల్ (ఇండస్ట్రియల్ డీజిల్) ధరను లీటరుకు ఏకంగా రూ.22.03 పెంచుతూ నిర్ణయం తీసుకున్నాయి. శుక్రవారం నుంచి ఈ కొత్త ధరలు అమలులోకి వచ్చాయి. ఈ పెంపుతో లీటరు ఇండస్ట్రియల్ డీజిల్ ధర రూ.87.57 నుంచి రూ.109.59కి చేరింది. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ) కూడా తన ధరలను సవరించింది. సాధారణ వాహనాల్లో కాకుండా ఫ్యాక్టరీలు, షాపింగ్ మాల్స్, నిర్మాణ రంగంలోని భారీ యంత్రాలు, జనరేటర్లలో ఈ ఇండస్ట్రియల్ డీజిల్‌ను వినియోగిస్తారు. దీని ధర పెరగడం వల్ల పరిశ్రమల ఉత్పత్తి వ్యయం గణనీయంగా పెరుగుతుంది. ఈ భారం పరోక్షంగా రవాణా, ఇతర వ్యాపార కార్యకలాపాలపై పడి చివరికి నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలకు దారితీస్తుందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు, స్పీడ్, పవర్ వంటి ప్రీమియం పెట్రోల్ రకాల ధరలను కూడా లీటరుకు రూ.2.09 మేర పెంచారు. ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితుల నేపథ్యంలో ముడి చమురు ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని, ఇది దేశ ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపవచ్చని అంచనా వేస్తున్నారు.

## అధికార మార్పునకు కేరళ ప్రజలు సిద్ధం

మరికొద్ది రోజుల్లో కేరళలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో లోక్‌సభలో విపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. కేరళ ప్రజలు అధికార మార్పునకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో యూడీఎఫ్ (కాంగ్రెస్ కూటమి) ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. ఈ మేరకు రాహుల్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. “యూడీఎఫ్ కూటమి తరఫున ఎన్నికల్లో పోటీ చేసే ప్రతి అభ్యర్థి కేరళం ప్రజల గొంతుకను, ఆకాంక్షలను, నమ్మకాన్ని ప్రతిబింబిస్తున్నారు. ఈ కూటమి అనుభవజ్ఞులైన నాయకులు, మార్పు తేవాలనే యువకుల కలయిక. నాకు కేరళం ఇల్లు. కేరళ ప్రజలు కుటుంబ సభ్యులు. కేరళ ప్రజలు నాపై చూపిన ప్రేమ, ఆప్యాయతలకు వారికి నేను ఎంతో రుణపడి ఉంటాను. నేను ఎల్లప్పుడూ ప్రజల భాగస్వామిగా ఉంటాను. కేరళం నుంచి వస్తున్న సందేశం స్పష్టం. రాబోయే శాసనసభ ఎన్నికల్లో ప్రజలు మార్పునకు సిద్ధంగా ఉన్నారు. ప్రజల మాట వినే, వారిని అర్థం చేసుకునే, నిజాయితీతో పనిచేసే ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారు. రాబోయే యూడీఎఫ్ ప్రభుత్వంతో కలిసి ఈ అందమైన రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్తును నిర్మించడానికి నేను చేయగలిగినదంతా చేస్తాను. కేరళం గెలుస్తుంది– అందుకు యూడీఎఫ్ నాయకత్వం వహిస్తుంది.”

**ఇక నుంచి ఆ విధానం పనిచేయదు : శశిథరూర్**

కేరళ అసెంబ్లీ ఎన్నికల వేళ ప్రముఖ వార్తాసంస్థ పీటీఐకి కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపీ శశిథరూర్ ఇంటర్వ్యూ ఇచ్చారు. కేరళలోని ఎల్‌డీఎఫ్ ప్రభుత్వం రాష్ట్రాన్ని విదేశాల నుంచి వచ్చే నగదు, లాటరీలు, మద్యంపై ఆధారపడేలా చేస్తోందని శశిథరూర్ ఆరోపించారు. ఇక నుంచి ఈ విధానం పనిచేయదని మండిపడ్డారు. కేరళలో జరగబోయే ఎన్నికల కోసం కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ ప్రణాళిక, ఎల్‌డీఎఫ్ పదేళ్ల పాలనపై ఉన్న వ్యతిరేకత కంటే చాలా సానుకూలంగా ఉందని తెలిపారు. కేరళలో అధికారంలో ఉన్న లెఫ్ట్ ప్రభుత్వం అసమర్థంగా వ్యవహరిస్తోందని శశిథరూర్ విమర్శించారు. ప్రతి ఏడాది సెప్టెంబర్ నాటికే రాష్ట్ర ప్రభుత్వం వద్ద డబ్బులు అయిపోతున్నాయని, ఆ తర్వాత ఉద్యోగులకు జీతాలు చెల్లించడానికి ప్రభుత్వం అప్పు చేయాల్సి వస్తోందని మండిపడ్డారు. ఎన్నికల ప్రచారంలో పినరయి విజయన్ ప్రభుత్వంపై వ్యతిరేకతను ప్రజలకు చూపించడమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన ధ్యేయమా అని అడగ్గా, థరూర్ తనదైన శైలిలో సమాధానం ఇచ్చారు. తమ పార్టీ ధ్యేయం చాలా సానుకూలమైనదని భావిస్తున్నానని తెలిపారు. అది కేరళ 2.0కి సంబంధించినదని వివరించారు. “యూడీఎఫ్ పార్టీ మేనిఫెస్టో ఇంకా వెలువడలేదు. అయితే రాష్ట్రంలో వ్యాపారాలకు అనుకూల వాతావరణాన్ని కల్పించాలనేది తాను ప్రతిపాదిస్తున్న ఐడియాల్లో ఒకటి. కేరళ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఉంది. ప్రభుత్వం చేసిన తప్పులన్నింటికీ సమాధానం చెప్పాల్సిన సమయం ఆసన్నమైంది. బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, పెన్షన్ వంటి ఐదు నిర్దిష్ట హామీలను ప్రజలకు ఇచ్చాం. విదేశాల నుంచి వచ్చే డబ్బు, లాటరీలు, మద్యం రాష్ట్రాన్ని నడిపిస్తున్నాయి. రాష్ట్ర అభివృద్ధి కోసం చేపట్టే ప్రాజెక్టుల కోసం చేసే ఖర్చు కంటే అప్పుల చెల్లింపులు, వాటిపై వడ్డీలు, జీతాలు, పెన్షన్ల కోసమే కేరళ సర్కార్ ఎక్కువ డబ్బు ఖర్చు చేస్తోంది. దేశంలో అత్యధిక పన్నులు చెల్లిస్తున్నది కేరళ వాసులే. అత్యధిక ఆస్తి పన్ను, అత్యధిక స్టాంప్ డ్యూటీ కడుతున్నారు. నా దగ్గర చాలా ఆలోచనలు ఉన్నాయి. కాంగ్రెస్–యూడీఎఫ్‌ల దగ్గర కూడా ఇంతవరకు ప్రయత్నించని కొత్త విషయాల కోసం చాలా ఐడియాలు ఉన్నాయి. “

**బీజేపీపై కీలక వ్యాఖ్యలు**

త్వరలో కేరళలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఒక నామమాత్రపు పార్టీగానే మిగిలిపోతుందని శశిథరూర్ జోస్యం చెప్పారు. ఈ ఎన్నికల్లో పోటీ ప్రధానంగా ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్ మధ్యనే ఉంటుందన్నారు. “కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో త్రిముఖ పోరు ఉండదు. ఎందుకంటే అసెంబ్లీలో బీజేపీకి ప్రస్తుతం ఉన్న సీట్లు సున్నా. సున్నా నుంచి ఒకటి, రెండు లేదా మూడు సీట్లకు వెళితే వారు (బీజేపీ నేతలు) చాలా గర్వంగా, సంతోషంగా ఉంటారు. గొప్ప విజయం సాధించామని తమను తాము అభినందించుకుంటారు. బీజేపీ ప్రస్తుతం అలాంటి పరిస్థితిలోనే ఉంది” అని శశిథరూర్ పేర్కొన్నారు.

## ఆన్‌లైన్ జూదానికి చెక్...



ఆన్‌లైన్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్ యాప్‌లపై కేంద్ర ప్రభుత్వం తన ఉక్కుపాదాన్ని కొనసాగిస్తోంది. దేశవ్యాప్తంగా అక్రమంగా కార్యకలాపాలు సాగిస్తున్న మరో 300 గ్యాంబ్లింగ్, బెట్టింగ్ వెబ్‌సైట్లు, యాప్‌లను తాజాగా బ్లాక్ చేసింది. దీంతో ఇప్పటివరకు బ్లాక్ చేసిన వాటి సంఖ్య 8,400కు చేరిందని ప్రభుత్వ వర్గాలు శుక్రవారం వెల్లడించాయి. బ్లాక్ చేసిన వాటిలో ఆన్‌లైన్ స్పోర్ట్స్ బెట్టింగ్ ప్లాట్‌ఫామ్‌లు, రౌలెట్, స్లాట్స్ వంటివి అందించే ఆన్‌లైన్ క్యాసినోలు, బెట్టింగ్ ఎక్స్ఛేంజ్‌లు ఉన్నాయి. వీటితో పాటు సట్టా/మట్కా నెట్‌వర్క్‌లు, నిజమైన డబ్బుతో ఆడే కార్డ్ గేమ్ యాప్‌లు కూడా ఈ జాబితాలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. గతేడాది ఆగస్టులో పార్లమెంట్ ఆమోదించిన ‘ఆన్‌లైన్ గేమింగ్ ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ యాక్ట్, 2025’ కింద ఈ చర్యలు తీసుకుంటున్నారు. 2025 అక్టోబర్ 1 నుంచి అమల్లోకి వచ్చిన ఈ కొత్త చట్టం తర్వాతే సుమారు 4,900 వెబ్‌సైట్లను బ్లాక్ చేయడం గమనార్హం. ఈ చట్టం ప్రకారం... పోకర్, రమ్మీ, ఫాంటసీ స్పోర్ట్స్ వంటి నిజమైన డబ్బుతో కూడిన గేమ్‌లను అందిస్తే మూడేళ్ల వరకు జైలు శిక్ష, భారీ జరిమానాలు విధిస్తారు. ఈ పరిశ్రమను నియంత్రించేందుకు ‘ఆన్‌లైన్ గేమింగ్ అథారిటీ ఆఫ్ ఇండియా’ను కూడా ఏర్పాటు చేశారు. ఆన్‌లైన్ మనీ గేమింగ్ ప్లాట్‌ఫామ్‌ల వల్ల ఎన్నో కుటుంబాలు ఆర్థికంగా చితికిపోవడం, యువత వ్యసనాలకు బానిసలు కావడం, కొన్ని సందర్భాల్లో ఆత్మహత్యలకు పాల్పడటం వంటి ఘటనల నేపథ్యంలో ప్రభుత్వం ఈ కఠిన చర్యలు చేపట్టింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) కూడా ‘గేమింగ్ డిజార్డర్’ను ఒక ఆరోగ్య సమస్యగా గుర్తించింది. అయితే, ఈ చట్టం అన్ని ఆన్‌లైన్ గేమ్‌లను వ్యతిరేకించడం లేదు. ఈ–స్పోర్ట్స్, సురక్షితమైన సోషల్, ఎడ్యుకేషనల్ గేమ్‌లను ప్రోత్సహిస్తోంది. లాభాల ఆశ చూపి వినియోగదారులను దోపిడీ చేసే బెట్టింగ్, గ్యాంబ్లింగ్ గేమ్‌లకు, నైపుణ్యాన్ని పెంచే గేమ్‌లకు మధ్య స్పష్టమైన తేడాను ఈ చట్టం చూపిస్తోంది.

## ఇప్పుడు జరుగుతున్న యుద్ధాన్ని భారత్ ఆపగలదు



ప్రస్తుతం జరుగుతున్న యుద్ధాన్ని ఆపగల సత్తా ఒక్క భారత్‌కే ఉందని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) చీఫ్ మోహన్ భగవత్ అన్నారు. నాగ్‌పూర్‌లో శుక్రవారం జరిగిన విశ్వహిందూ పరిషత్ (వీహెచ్‌పీ) విదర్భ ప్రాంత కార్యాలయ భవన నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపంచంలో పెరుగుతున్న అస్థిరత, ఘర్షణల నేపథ్యంలో శాంతి కోసం ప్రపంచ దేశాలు భారత్ వైపు చూస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం అంతర్జాతీయ వ్యవహారాల్లో ‘బలవంతుడిదే రాజ్యం’ అనే నీతి నడుస్తోందని, ఇది భారతీయ విలువలైన మానవతా ధర్మానికి పూర్తి విరుద్ధమని భగవత్ విమర్శించారు. ధర్మ పునాదులతో ప్రపంచంలో సమతుల్యతను పునరుద్ధరించే బాధ్యత భారత్‌పై ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా మధ్యప్రాచ్యంలో శాంతిని నెలకొల్పే సామర్థ్యం భారత్‌కు మాత్రమే ఉందని ఇప్పుడు ప్రపంచం గుర్తిస్తోందని తెలిపారు. గత 2,000 ఏళ్లుగా అనేక సిద్ధాంతాలు ప్రపంచానికి శాశ్వత శాంతిని అందించడంలో విఫలమయ్యాయని, ఎందుకంటే వాటిలో ఐక్యతా భావన లోపించిందని భగవత్ విశ్లేషించారు. స్వార్థ ప్రయోజనాలు, ఆధిపత్య కాంక్షే ఆధునిక ఘర్షణలకు ప్రధాన కారణాలని ఆయన పేర్కొన్నారు. అంతర్జాతీయ పాత్ర పోషించడానికి ముందు దేశం అంతర్గతంగా బలంగా మారాలని భగవత్ పిలుపునిచ్చారు. “సత్యం మన వైపు ఉన్నా, మనం బలహీనంగా ఉంటే ప్రపంచం మనల్ని గౌరవించదు” అని ఆయన స్పష్టం చేశారు. దేశంలోని అంతర్గత విభేదాలను తొలగించుకుని, సమాజం ఐక్యంగా మారాలన్నారు. ప్రపంచంలో సామరస్యాన్ని వ్యాప్తి చేసే తన కర్తవ్యాన్ని నెరవేర్చడానికి భారత్ సిద్ధమైనప్పుడు, దేశ ఆర్థిక, భౌతిక పురోగతి దానంతట అదే సాధ్యమవుతుందని భగవత్ ఉద్ఘాటించారు.

# సంక్షేమానికి పెద్దపీట

ప్రజల ప్రయోజనాలే పరమావధిగా, రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం 2026-27 బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. రాష్ట్ర సమగ్రాభివృద్ధే లక్ష్యమంటూ రూ.3 లక్షల 24వేల 234 కోట్లతో పద్దును ప్రతిపాదించింది. ప్రజల భవిష్యత్తుకు భరోసానిచ్చేలా, వారి కలలు సాకారం చేసేలా సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా ప్రగతి పథం వైపు పయనిస్తున్నట్లు తెలిపింది. మొత్తం రూ.3,24,234 కోట్లతో రాష్ట్ర పద్దు ప్రవేశపెట్టారు. రెవెన్యూ వ్యయం రూ.2,34,406 కోట్లు, మూలధన వ్యయం - రూ.47,267 కోట్లుగా వెల్లడించారు. బడ్జెట్ ప్రసంగంలో ఆర్థికమంత్రి రాష్ట్ర తలసరి ఆదాయం, అప్పులు, రెవెన్యూ వ్యయం తదితర వివరాలను వెల్లడించారు. ప్రతి పౌరుడికి సామాజిక, ఆర్థిక న్యాయం అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. అంబేద్కర్ అడుగుజాడల్లో పాలనసాగిస్తున్నట్లుగా భట్టి విక్రమార్క పేర్కొన్నారు. అటు శాసనమండలిలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు.

**బడ్జెట్ కేటాయింపులు ఇలా :**
రూ.3,24,234 కోట్లతో రాష్ట్ర బడ్జెట్
మూలధన వ్యయం - రూ.47,267 కోట్లు
మొత్తం రెవెన్యూ ఆదాయం - రూ.2,41,263 కోట్లు
రాష్ట్ర పన్ను ఆదాయం - రూ.1,48,185 కోట్లు
పన్నేతర ఆదాయం - రూ.35,730 కోట్లు
గ్రాంట్లు - రూ.24,166 కోట్లు
మొత్తం మూలధన ఆదాయం - రూ.82,870 కోట్లు
బహిరంగ మార్కెట్ రుణాలు - రూ.73,383 కోట్లు
కేంద్ర ప్రభుత్వ రుణాలు - రూ.5,500 కోట్లు
ఇతర రుణాలు - రూ.వెయ్యి కోట్లు
లోన్లు, అడ్వాన్సులు - రూ.1,486 కోట్లు
రెవెన్యూ వ్యయం - రూ.2,34,406 కోట్లు
మూలధన వ్యయం - రూ.47,267 కోట్లు
రుణాలపై వడ్డీ చెల్లింపులు - రూ.21,304 కోట్లు
రాష్ట్ర తలసరి ఆదాయం - రూ.4,18,931

**శాఖల వారీగా కేటాయింపులు ఇలా :**
విద్యాశాఖ - రూ. 26,674 కోట్లు
వైద్యశాఖ - రూ. 13,679 కోట్లు
వ్యవసాయశాఖ - రూ.23,179 కోట్లు
విద్యుత్ శాఖ - రూ. 21,285 కోట్లు
పౌరసరఫరాలశాఖ - రూ.7,366 కోట్లు
పశుసంవర్ధకశాఖ - రూ.1,529 కోట్లు
కార్మికశాఖ - రూ.998 కోట్లు
మహిళ, శిశు సంక్షేమశాఖ - రూ. 3,143 కోట్లు
పర్యాటక రంగం - రూ.1,224 కోట్లు
ఎస్సీ సంక్షేమం -- రూ.11,784 కోట్లు
ఎస్టీ సంక్షేమం -- రూ.7,934 కోట్లు
బీసీ సంక్షేమం -- రూ.12,511 కోట్లు
మైనార్టీ సంక్షేమం -- రూ.3,769 కోట్లు

**శాఖల వారీగా కేటాయింపులు ఇలా :**
రాజీవ్ యువవికాసం - రూ.6 వేల కోట్లు
గృహ నిర్మాణం - రూ.7,430 కోట్లు
ఐటీ శాఖ -- రూ.875 కోట్లు
పరిశ్రమలు - రూ.3,490 కోట్లు
పంచాయతీరాజ్ - రూ.33,688 కోట్లు
నీటిపారుదల శాఖ -- రూ. 22,615 కోట్లు
రవాణా , ఆర్ అండ్ బీ - రూ.12,789 కోట్లు
న్యాయ శాఖ -- రూ.2,367 కోట్లు
పురపాలకశాఖ -- రూ.17,907 కోట్లు
హోంశాఖ -- రూ.11,907 కోట్లు
గోదావరి పుష్కరాలు - రూ.500 కోట్లు

రాష్ట్రబడ్జెట్?కు కేబినెట్ ఆమోదం : అంతకుముందు సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన అసెంబ్లీ కమిటీ హాల్?లో జరిగిన మంత్రివర్గ సమావేశంలో రాష్ట్ర బడ్జెట్? ప్రతిపాదనలకు కేబినెట్? ఆమోదం తెలిపింది. కాసేపట్లో రాష్ట్ర ఆదాయ వ్యయాల నివేదిక-బడ్జెట్?ను శాసనసభలో ఉప ముఖ్యమంత్రి, ఆర్థికమంత్రి భట్టి విక్రమమార్క, శాసనమండలిలో ఉత్తమ్?కుమార్ రెడ్డి ప్రవేశపెడతారు.

# నర్సరీ నుంచి ఇంటర్ వరకూ ఒకే విద్యా విధానం!

-మొదటిపేజీ తరువాయి

తర్వాత విద్యావ్యవస్థలో మార్పులుంటాయని స్పష్టం చేశారు.

**మూసీ విషయంలో వెనుకాడేదే లేదు**

మూసీ పునరుజ్జీవం విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. బాధితులను మాత్రం ఆదుకుంటామని తెలిపారు. మూసీ అభివృద్ధికి అప్పులు ఇచ్చేందుకు ఏడీబీ సిద్ధంగా ఉందన్న ఆయన డీపీఆర్ సాంకేతిక నిపుణుల ద్వారానే తయారవుతోందని పేర్కొన్నారు. మూసీ డీపీఆర్ పూర్తయ్యాక నిధుల కోసం కేంద్రానికి దరఖాస్తు చేస్తామన్నారు. భూముల అమ్మకానికి కాంగ్రెస్ ఎప్పుడూ వ్యతిరేకం కాదని కాకపోతే నిధులను రాష్ట్రప్రయోజనాలకు ఉపయోగించాలన్నదే తమ ఉద్దేశమన్నారు. కాళేశ్వరం నుంచి చుక్క నీరు రాలేదు కానీ రూ.44 వేల కోట్ల అప్పు చెల్లించినట్లు చెప్పారు. ఆర్థిక వెసులుబాటు చూసుకొని గ్యారంటీలు అమలు చేస్తున్నామని హరీశ్, కేటీఆర్, కేసీఆర్‌కు ఏం చెప్పినా చెవుటోడి ముందు శంకం ఊదినట్లేనని ఎద్దేవా చేశారు.

**ఏ ఏజెన్సీతోనైనా విచారణకు సిద్ధం**

అల్లుడు, కుమారుడు కలిసి కేసీఆర్‌ను గృహనిర్బంధం చేశారని, అందువల్లే ఆయన అసెంబ్లీకి రాలేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హిల్ట్ పాలసీ, టీడీఆర్ భూబదలాయింపుపై సవాలు విసిరానన్న సీఎం ఏ ఏజెన్సీతోనైనా విచారణకు సిద్ధమని కేటీఆర్, హరీశ్‌కు సవాల్



చేసినట్లు గుర్తుచేశారు. హిల్ట్ పాలసీ వల్ల రూ.5 లక్షల కోట్ల అవినీతి జరిగిందనడం సరికాదని పేర్కొన్నారు.
తాము అధికారంలోకి వచ్చాక రూ.3.47 లక్షల కోట్లు అప్పులు చేశామని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. అందులో నుంచి రూ.3.30 లక్షల కోట్లు గత ప్రభుత్వం చేసిన అప్పులకే చెల్లించామన్నారు. తాము తెచ్చిన అప్పుల్లో కేవలం రూ.17 వేల కోట్లు మాత్రమే వాడుకున్నట్లు చెప్పారు. ఫోన్‌ట్యాపింగ్ విషయంలో చట్ట ప్రకారమే ముందుకెళ్తామన్న ఆయన అలా వెళ్తేనే రేపు కోర్టులో కేసు నిలుస్తోందని వ్యాఖ్యానించారు.

**ఫోన్‌ట్యాపింగ్ కేసు కొట్టేసినట్లు దుష్ప్రచారం**

ఫోన్‌ట్యాపింగ్ కేసులో ప్రభాకర్‌రావు 20 నెలలు అందు బాటులో లేరని ఆ కారణంగానే 20 నెలలు ఆలస్యమైంద న్నారు. ప్రభాకర్‌రావు అందుబాటులోకి వచ్చాక విచారణ వేగంగా కొనసాగుతోందని, సుప్రీంకోర్టులో ఫోన్‌ట్యాపింగ్ కేసు ఇంకా విచారణకే రాలేదని స్పష్టం చేశారు. చక్రధర్‌గౌడ్ కేసు కొట్టేస్తే ఫోన్‌ట్యాపింగ్ కేసు కొట్టేసినట్లు ప్రచారం చేశారని మండిపడ్డారు. జాతీయ జీడీపీ కంటే తెలంగాణ జీఎస్‌డీపీ మెరుగ్గా ఉందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. జీఎస్టీ వసూళు గడిచిన రెండు నెలల్లో రూ.4 వేల కోట్లు దాటాయన్నారు.

**వారు ఇద్దరు ఒకటే అనడానికి ఇదే నిదర్శనం**

ఈ మధ్య పోలీసులపై కాల్పులు జరిగినా బీజేపీ నేతలు ఏ మాత్రం స్పందించలేదని సీఎం ప్రశ్నించారు. రాష్ట్రంలో డ్రగ్స్ దొరికినా బీజేపీ నేతలు మాట్లాడట్లేదని ఆక్షేపించారు. బీఆర్ఎస్, బీజేపీ కలిసి ఉన్నారనేందుకు ఇదే నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. సీఎల్పీ సమావేశంలో ఎమ్మెల్యేల అభిప్రాయం మేరకే పార్టీ అధిష్ఠానం ముఖ్యమంత్రిని ఎంపిక చేస్తుందని, కాంగ్రెస్ పార్టీలో ఎవరైనా ఏ పదవి అయినా చేపట్టే వెసులుబాటు స్వేచ్ఛ ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆశించిన వారికి అభ్యంతరం చెప్పడం కానీ, అడ్డుకోవడం కాని జరగదని అన్నారు. జీవన్ రెడ్డి విషయంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మీనాక్షి నటరాజన్‌లను అడగాలని తోసిపుచ్చారు. ఆపరేషన్ కగార్ అనేది కేంద్రం తీసుకున్న నిర్ణయమని, మావోయిస్టులను జనజీవన స్రవంతిలోకి రావాలని, భద్రత కల్పిస్తామని మాత్రమే విజ్ఞప్తి చేశానన్నారు.

# మలుపులు తిరుగుతున్న ఫామ్‌హౌస్ డ్రగ్స్ కేసు

**హైదరాబాద్ :** తెలంగాణలో పెను సంచలనం సృష్టించిన మొయినాబాద్ ఫామ్‌హౌస్ డ్రగ్స్ కేసు ప్రస్తుతం ఒక కీలక మలుపు తిరిగింది. ఈ కేసు లోతుపాతులను వెలికి తీసేందుకు, అంతర్జాతీయ డ్రగ్ మాఫియాతో ఉన్న సంబంధాలను నిగ్గుతేల్చేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది.రంగారెడ్డి జిల్లా మొయినాబాద్‌లోని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డికి చెందిన ఫామ్‌హౌస్‌లో మార్చి 14 శనివారం రాత్రి పెద్ద ఎత్తున డ్రగ్ పార్టీ జరుగుతోందని పోలీసులకు పక్కా సమాచారం అందింది. దీనిపై స్పందించిన ఈగల్ టీం, స్థానిక పోలీసులు అర్ధరాత్రి సమయంలో మెరుపు దాడులు నిర్వహించారు.ఈ దాడుల సమయంలో అక్కడ పది మందికి పైగా వ్యక్తులు ఉన్నారు. పోలీసులను చూడగానే అక్కడ ఉద్రిక్తత నెలకొంది. రోహిత్ రెడ్డి అనుచరులు, ఢిల్లీకి చెందిన రియల్టర్ నమిత్ శర్మ పోలీసులను అడ్డుకునే ప్రయత్నం చేశారని, రోహిత్ రెడ్డి ప్రోద్బలంతోనే నమిత్ శర్మ గాలిలోకి కాల్పులు జరిపారని పోలీసులు ఈఎఫ్‌ఐలో పేర్కొన్నారు.ఈ కేసులో పోలీసులు మొత్తం 11 మందిపై ఔఆఖూ చట్టం, ఆర్మ్స్ యాక్ట్, ఃఔౠ కింద కేసులు నమోదు చేశారు. పైలట్ రోహిత్ రెడ్డిని ం1గా చేర్చారు. ఆయన సోదరుడు రితేష్ రెడ్డి, నమిత్ శర్మలపై కూడా కఠిన చర్యలు తీసుకున్నారు. సంఘటనా స్థలంలో ఉన్న వారందరికీ డ్రగ్ పరీక్షలు నిర్వహించగా, రోహిత్ రెడ్డితో పాటు మరికొందరికి పాజిటివ్ వచ్చినట్లు పోలీసులు చెప్పారు. ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ కూడా ఈ పార్టీలో పాల్గొనడం రాజకీయంగా పెద్ద దుమారం రేపింది. రోహిత్ రెడ్డి, రితేష్ రెడ్డి, నమిత్ శర్మలకు కోర్టు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించడంతో వారిని చంచల్‌గూడ జైలుకు తరలించారు.కేసు తీవ్రత దృష్ట్యా ప్రభుత్వం 9 మంది సభ్యులతో కూడిన సిట్‌ను ఏర్పాటు చేసింది. చెవెళ్ల డీసీపీ యోగేష్ గౌతమ్ నేతృత్వంలో పనిచేసే ఈ బృందం ఫ్యూచర్ సిటీ కమిషనర్ జి. సుధీర్ బాబు పర్యవేక్షణలో ఉంటుంది. ఈ పార్టీకి డ్రగ్స్ ఎక్కడి నుండి వచ్చాయి? దుబాయ్ వంటి అంతర్జాతీయ నగరాలతో వీరికి



ఏమైనా సంబంధాలు ఉన్నాయా? అన్న కోణంలో దర్యాప్తు జరుగుతోంది. పార్టీకి హాజరైన ఇతర రాజకీయ నేతలు, వ్యాపారవేత్తల జాబితాను సిట్ సిద్ధం చేస్తోంది. లైసెన్స్ ఉన్న తుపాకీతో పోలీసులపైకి కాల్పులు జరపడం వెనుక ఉన్న అసలు ఉద్దేశ్యాన్ని విచారించనున్నారు. మూడు నెలల లోపు పూర్తి నివేదికను సమర్పించాలని ప్రభుత్వం సిట్‌ను ఆదేశించింది.ఈ కేసు కేవలం ఒక క్రైమ్ కేసుగా కాకుండా రాజకీయంగా పెను మార్పులకు కారణమవుతోంది. బీఆర్ఎస్ నేత రోహిత్ రెడ్డి అరెస్ట్ కావడంతో పార్టీ ఇరకాటంలో పడింది. మరోవైపు టీడీపీ ఎంపీ పుట్టా మహేష్ పేరు రావడం కూటమి ప్రభుత్వానికి కూడా సవాలుగా మారింది. రెండు పార్టీలు ఇప్పటికే తమ నేతలకు నోటీసులు జారీ చేశాయి. రాష్ట్రంలో డ్రగ్స్ వాడకంపై కఠినంగా ఉంటామని చెప్తున్న ప్రభుత్వానికి, ఈ కేసులో ప్రముఖులు పట్టుబడటం ఒక పరీక్షగా మారింది. సిట్ విచారణ పారదర్శకంగా జరిగితే మరిన్ని పెద్ద పేర్లు బయటకు వచ్చే అవకాశం ఉంది. మొయినాబాద్ ఫామ్‌హౌస్ కేసు తెలంగాణ సమాజంలో డ్రగ్స్ సంస్కృతి ఎంతలా పాతుకుపోయిందో తెలియజేస్తోంది. చట్టసభలకు ప్రాతినిధ్యం వహించిన వారే ఇలాంటి చర్యలకు పాల్పడటం విచారకరం. సిట్ విచారణ ద్వారా డ్రగ్స్ సప్లై చైన్ తెంచగలిగితేనే, ప్రభుత్వం డ్రగ్స్ నియంత్రణపై చేస్తున్న పోరాటానికి అర్థం ఉంటుంది. రాబోయే మూడు నెలలు ఈ కేసులో అత్యంత కీలకం కానున్నాయి.

## కొత్తగా 2లక్షల మందికి పింఛన్లు, 5లక్షల బీమా

తెలంగాణ బడ్జెట్‌లో సంక్షేమ రంగానికి కేటాయింపులు పెంచడంతో పాటు పలు కొత్త పథకాలను శ్రీకారం చుడుతున్నట్లు డిప్యూటీ సీఎం, ఆర్థికమంత్రి భట్టి విక్రమార్క అసెంబ్లీలో ప్రకటించారు.

1. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం : తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలందరి సంక్షేమం కోసం సామాజిక అంతరాలతో సంబంధం లేకుండా పేద, మధ్యతరగతి, ధనిక అని తేడా చూడకుండా రాష్ట్రంలోని 1 కోటి 15 లక్షల కుటుంబాలకు రూ.5 లక్షల జీవిత బీమా పథకం కింద భరోసా లభిస్తుంది. జూన్, 02, 2026 నుంచి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. ఈ పథకానికి బడ్జెట్?లో రూ.4 వేల కోట్లు కేటాయించారు.

2. తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు : ప్రస్తుతం కొన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఆధునిక మౌలిక సదుపాయాలు కల్పించి, నాణ్యమైన శిక్షణ పొందిన ఉపాధ్యాయులు, డిజిటల్ సదుపాయాలతో ప్రత్యేక రవాణా వ్యవస్థలను ఏర్పాటు చేసి అన్ని వనరులతో కూడిన తెలంగాణ పబ్లిక్ స్కూళ్లుగా మార్పు చేయాలని భావిస్తున్నట్లు భట్టి బడ్జెట్? ప్రసంగంలో తెలిపారు. విద్యా కమిషన్ ప్రతిపాదనలకు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. తెలంగాణ పబ్లిక్? స్కూళ్లలో ప్రీ ప్రైమరీ నుంచి 12 వ తరగతి వరకు 1500 మంది విద్యార్థులకు ఉచిత విద్యను అందిస్తామన్నారు. ఇందుకోసం బడ్జెట్?లో రూ.500 కోట్లు ప్రతిపాదించారు.

3. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం : ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ కోర్సు చదువుతున్న విద్యార్థులకు ఇకపై నూతనంగా మధ్యాహ్న భోజన పథకాన్ని విస్తరించనున్నారు. ప్రభుత్వ పాఠశాలల మాదిరే ఇక్కడ అమలు చేయనున్నారు. బడ్జెట్ లో రూ.100 కోట్లు ప్రతిపాదించారు. వచ్చే విద్యా సంవత్సరం(2026--27) నుంచి ప్రీ-ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన పోషకాలతో రాష్ట్రంలో నూతనంగా బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని అందించనున్నారు. ఈ బ్రేక్‌ఫాస్ట్‌లో ప్రతి విద్యార్థికి వారానికి మూడు రోజులు పాలు, మిగతా మూడు రోజులు రాగి జావ అందిస్తారు. దీనికోసం బడ్జెట్ లో రూ.800 కోట్లు కేటాయించారు.

4. ఌుజ ట్రైనీలకు స్కాలర్ షిప్ : అడ్వాన్స్?డ్? ట్రైనింగ్ సెంటర్?లలో శిక్షణ పొందుతున్న ట్రైనీలకు ప్రతినెల రూ. 2 వేల స్కాలర్?షిప్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. స్కాలర్ షిప్ పథకానికి రూ.80 కోట్లను ప్రతిపాదించారు.

5. సీఎం ఓవర్సీస్ ఎంప్లాయిమెంట్ ప్రోగ్రాం : తెలంగాణలోని యువతకు వివిధ రంగాలలో స్కిల్? ట్రైనింగ్?ను ఇచ్చి వారికి ఉపాధి లభించేలా చేయనున్నారు. ఆయా దేశాలకు సంబంధించిన భాషా జ్ఞానంలో శిక్షణ, వీసా, విదేశీ ప్రయాణానికి కావలసిన రక్షణను కల్పిస్తామని తెలిపారు. విదేశాలలో ఆరోగ్య సేవలు, హస్పిటాలిటీ, నిర్మాణ పనులు, లాజిస్టిక్స్ వంటి రంగాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసం సీఎం ఓవర్సీస్ ఎంప్లాయిమెంట్ ప్రోగ్రాంను ప్రారంభిస్తామన్నారు. ఈ పథకానికి రూ.1,056 కోట్లు ప్రతిపాదించారు.

6. క్యాష్?లెస్ ఆరోగ్య భద్రత పథకం : ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యులందరికీ దాదాపు 23 లక్షల 51 వేల మందికి నగదు రహిత ఆరోగ్య భద్రత పథకాన్ని అందించనున్నారు. ఈ పథకాన్ని రాజీవ్ ఆరోగ్యశ్రీ ట్రస్టు ద్వారా అమలు చేస్తామని ప్రకటించారు. ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు 421 ఎంపానెల్ ప్రైవేట్ ఆసుపత్రులలో 1,998 వ్యాధులకు ఈ పథకం ద్వారా ట్రీట్?మెంట్ పొందవచ్చు. ప్రతి ఉద్యోగికి డిజిటల్ హెల్త్ కార్డు అందిస్తామని భట్టి తెలిపారు.

7. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రమాద బీమా పథకం : ఉద్యోగుల భద్రత కోసం దేశంలోనే తొలిసారిగా సమగ్ర ప్రమాద బీమా పథకాన్ని ప్రవేశపెట్టినట్లు భట్టి తెలిపారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ. 1.20 కోట్ల ప్రమాద బీమా వర్తించనుంది. 60 ఏళ్ల వరకు రూ. 10 లక్షల టర్మ్ లైఫ్ ఇన్సూరెన్స్, విమాన ప్రమాదంలో మరణిస్తే రూ. 2 కోట్ల అదనపు కవరేజి లభించే విధంగా ఈ పథకాన్ని రూపకల్పన చేసినట్లు తెలిపారు. ఈ పథకం కింద 7. 57 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు లబ్ధి పొందనున్నారు. దీనికోసం బడ్జెట్ లో రూ.1,056 కోట్లను ప్రతిపాదించారు.

## తెలంగాణ మరో శ్రీలంక కాబోతోంది

-మొదటిపేజీ తరువాయి

రైతులు అమాయకులనుకుంటున్నాడు ముఖ్యమంత్రి. కేవలం పద్దెనిమిది వేల కోట్ల రూపాయిలు మాత్రమే కేటాయిస్తావా..?, ఆరు వాయిదాలకు నాల్గు వాయిదాలు మాత్రమే ఇస్తుండు. మిగిలిన రెండు వాయిదాలు ఎగ్గొట్టే ప్లాన్ వేసిండు. ఈ ఒక్కసారిచ్చి పాతదివ్వక, వచ్చేదివ్వక ఖేల్ ఖతం, దుకాణం బంద్ అంటుడు ఈ ముఖ్యమంత్రి. రైతుకూలీలకు 12 వేలిస్తామని చెప్పి ఏమైందిప్పుడు..?
బీఆర్ఎస్ చేసిన 8 లక్షల కోట్లు అప్పు తీరుస్తామన్నవాడు.. ఇంకా అదే పాట పాడుతున్నాడు. ఆరు గ్యారంటీలు గాలికొదిలేసిండు ఈ సీఎం. ఇంకా లక్ష కోట్ల అప్పు చేస్తానని చెబుతుండు.. బీఆర్ఎస్ ఏం ఇచ్చిందని గాడ్డి గుడ్డు చూపిన ముఖ్యమంత్రి.. ఇప్పుడు అసెంబ్లీ సాక్షిగా గాడ్డి గుడ్డు చూపించిండు' అని ధ్వజమెత్తారు.

## టీ కాంగ్రెస్‌లో బీసీ వర్సెస్ రెడ్డి

**హైదరాబాద్ :** తెలంగాణ కాంగ్రెస్‌లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. పార్టీ సీనియర్ నేత జగ్గారెడ్డి మాస్ లీడర్ అని ఆయనకు పీసీసీ ఇస్తే వచ్చే ఎన్నికల్లో 100 సీట్లు సాధిస్తామంటూ మాస్ ఎలివేషన్స్ ఇచ్చారు. ఓ వైపు అసెంబ్లీ



సమావేశాలు కొనసాగుతున్న వేళ ప్రతిపక్షాల విమర్శలకు చెక్ పెట్టాల్సిన అధికార పార్టీలో, ఉన్నట్టుండి పీసీసీ మార్పు అంశం చర్చకు రావడం ఆసక్తిగా మారింది. దాంతో ప్రస్తుత పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ పరిస్థితి ఏంటి? అంటూ బీసీ నేతలు కోమటిరెడ్డి వ్యాఖ్యలపై మండిపడుతున్నారు.మంత్రి కోమటిరెడ్డి కామెంట్స్ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో రెడ్డి వర్సెస్ బీసీ అనే వివాదానికి తెరలేపినట్లైంది. ప్రస్తుతం బీసీ వర్గానికి చెందిన మహేశ్ కుమార్ గౌడ్ పీసీసీగా కొనసాగుతున్న తరుణంలో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన జగ్గారెడ్డిని పీసీసీ చేయాలని అలా చేస్తే వంద సీట్లు సాధిస్తామని చిట్ చాట్ లో చెప్పడాన్ని బీసీ నేతలు తీవ్రంగా స్పందిస్తున్నారు. ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్, కాంగ్రెస్ నేత ఈరవత్రి అనిల్ స్పందిస్తూ సొంత పార్టీపై కోమటిరెడ్డి వ్యాఖ్యలు దురదృష్టకరం అన్నారు. మంత్రి వ్యాఖ్యలు బీసీ నాయకత్వాన్ని కించపర్చడమేనని బీసీల పట్ల ఎందుకంత వివక్ష అని నిలదీశారు. కాంగ్రెస్ పార్టీ నిన్ను మంత్రిని చేస్తే కీలకమైన హోదాలో ఉండి ఇలాంటి పిచ్చి పిచ్చి స్టేట్‌మెంట్లు ఇస్తూ పార్టీ పరువు తీస్తున్నారని సొంత పార్టీ మద్దతుదారులే సోషల్ మీడియాలో విమర్శలు గుప్పిస్తున్నారు. గతంలో రేవంత్ రెడ్డిపైనే తీవ్ర ఆరోపణలు చేసిన కోమటిరెడ్డి ఇప్పుడు ఆయన కేబినెట్ లోనే ఉంటూ బీసీలను అవమానించేలా మాట్లాడుతున్నారని మండిపడుతున్నారుతాజా పరిణామాల నేపథ్యంలో అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైన మొదటి రోజే పార్టీ సభ్యులను సీఎం రేవంత్ రెడ్డి అప్రమత్తం చేశారు. సీఎల్పీ సమావేశంలో దిశానిర్దేశం చేస్తూ అనవసర వివాదాల జోలికి వెళ్లవద్దని, పార్టీ, ప్రభుత్వ పరమైన లైన్‌లోనే అందరూ స్పందించాలని సూచించారు. అయినా మంత్రి కోమటిరెడ్డి మాత్రం జగ్గారెడ్డి విషయంలో చేసిన వ్యాఖ్యలు సొంత పార్టీలోనే చిచ్చురాజేసినట్లైంది.తన వ్యాఖ్యలు పార్టీలో వివాదానికి దారి తీస్తుండటంతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పందించారు. మహేశ్ కుమార్ గౌడ్‌పై ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదన్నారు. మహేశ్ కుమార్ గౌడ్ సారథ్యంలోనే గ్రామ పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించామని చెప్పారు. రంజాన్ వేడుకలకు జగ్గారెడ్డి ఏర్పాట్లు బాగున్నాయి. అందుకే పీసీసీ చీఫ్ అయితే బాగుంటుందని మాత్రమే అన్నారు. ఇప్పుడున్న పీసీసీని తొలగించాలనేది ఉద్దేశం కాదు. ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు.

# సంపాదకీయం

## ఉచితాలు అవసరమా, అనివార్యమా?

ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రభుత్వాలు బాధ్యతారాహిత్యంగా ఉచితాలు ప్రకటించడంపట్ల దేశ అత్యున్నత న్యాయస్థానం ఇటీవల రాష్ట్రాలను తీవ్రంగా హెచ్చరించింది. అటువంటి నిర్ణయాలు ప్రకటించే సమయాన్ని, ఆర్థిక తర్కాన్ని ప్రశ్నించింది. అవసరమైనవన్నీ ఉచితంగా ఇచ్చుకుంటూ పోతే ప్రజలు ఎందుకు పనిచేయాలి? అన్ని ఉచితంగా వస్తుంటే వాళ్ళు పనిచేయడం ఎక్కడి నుంచి నేర్చుకుంటారు? ఎన్నాళ్లీ ఉచితాల అమలు? ఇదేనా మనం చేసే జాతి నిర్మాణం? రాష్ట్ర ప్రభుత్వాలన్నీ దాదాపుగా రెవెన్యూ లోటు లోనే ఉన్నా, ఈ పథకాల అమలుకు డబ్బు ఎక్కడి నుంచి తెస్తున్నాయంటూ సుప్రీం ధర్మాసనం తమిళనాడు ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. కేంద్రం కొత్తగా ప్రతిపాదించిన విద్యుత్ సవరణ నిబంధనలు 2024 లోని రూల్ 23ను సవాలు చేస్తూ తమిళనాడు విద్యుత్ పంపిణీ సంస్థ దాఖలు చేసిన పిటిషన్ విచారణ సందర్భంగా సుప్రీం ప్రధాన న్యాయమూర్తి ఈ వ్యాఖ్యలు చేశారు. తమిళనాడు రాష్ట్రానికి సంబంధించిన ఈ కేసులో సుప్రీం కోర్టు దాదాపుగా దేశంలోని అన్ని రాష్ట్రాలను హెచ్చరించినట్లేనని స్పష్టం అవుతుంది. సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ ఈ కేసును ఉద్ఘాటిస్తూ.. సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించడం మంచిదే. కానీ దానికి మూల్యం ఎవరు చెల్లించాలి? ఈ పథకాల అమలు కోసం ప్రభుత్వానికి డబ్బు ఎక్కడి నుండి వస్తుంది. అదంతా పన్ను చెల్లింపుదారులదే కదా? అంటూ అన్ని రాష్ట్రాలకు చురకలంటిచ్చినట్లు చీఫ్ జస్టిస్ వ్యాఖ్యలు ఉన్నాయి. ప్రస్తుతం రాజకీయ పార్టీల మేనిఫెస్టోపై చర్చ అనవసరం. సంక్షేమం, ఉచితాలు రెండు విభిన్న దృక్పథాలు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడం ప్రభుత్వాల బాధ్యత. కానీ, రాజకీయ పార్టీలు సంక్షేమం ముసుగులో ప్రజల ఆశలను ఆసరాగా చేసుకుని ప్రజలను ప్రసన్నం చేసుకోవడానికి ఉచితాలు ప్రకటిస్తున్నాయి. అధికారమే లక్ష్యంగా అందలం ఎక్కేందుకు తొలుత తమ తలతాకట్టు పెట్టైనా హామీలను మీ గడపలకు చేరుస్తామని ప్రగల్భాలు పలికి అనంతరం ఆశతో అధికారమిచ్చిన ప్రజల తలపైనే చేతులు పెడుతున్న తీరును నేటి ప్రభుత్వాల్లో గమనిస్తున్నాం. ఒక నిర్దిష్టమైన ఆర్థిక విధానం అంటూ లేకుండా, అయితే అప్పులు చేస్తూ, లేకపోతే ధరలు పెంచుతూ ప్రజలను నయవంచనకు గురి చేస్తున్నాయి. ఉచితాల అంశాన్ని తెర మీదికి రావడానికి కారణమైన తమిళనాడు రాష్ట్రంలో ఇటీవల 100 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేయాలని యోచిస్తున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వ విద్యుత్ సవరణ నిబంధనలు- 2024 లోని నిబంధన 23 మేరకు ఇబ్బందులు వస్తాయనే ఉద్దేశంతో తమిళనాడు విద్యుత్ పంపిణీ కార్పొరేషన్ పిటిషన్ దాఖలు చేసిన నేపథ్యంలో సుప్రీం కోర్టు 100 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రస్తావిస్తూ.. నిధులు ఎక్కడి నుంచి వస్తున్నాయని, ఈ భారం ప్రభుత్వం స్వీకరించడం ఎంత వరకు ప్రజా ప్రయోజనం, విద్యుత్ బిల్లు చెల్లించే శక్తి ఉన్నవారికి, లేనివారికి మధ్య ప్రామాణికం ఏంటి? సంక్షేమ రాజ్యంగా అణగారిన వర్గాలు, అవసరమైన వారికి సాయం చేయడాన్ని ఎవరైనా అంగీకరించాల్సిందే. దాన్ని సమాజం కూడా అదే రీతిలో స్వాగతించాలి. కానీ కొందరు వ్యక్తులు అన్ని ఉండి కూడా తమ పలుకుబడిని ఉపయోగించి ప్రభుత్వం అమలుచేసే పథకాలు, ఉచితాలు తమ జేబుకే చేరాలనుకునేవారు సమాజంలో అనేక మంది ఉండడమే ఆందోళన కలిగించే విషయం. తెలంగాణ రాష్ట్రంలో కూడా 200 వందల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేస్తున్నరు. రాష్ట్రంలోని కొన్ని లక్షల కుటుంబాలకు ఉపశమనం కలిగించే విషయమే. ప్రభుత్వం బాధ్యతగా భరోసాను కల్పించే పథకమే ప్రవేశపెట్టింది. కానీ ఏ స్థాయిలో ఈ పథకం ఉపయోగపడుతుందో అదే స్థాయిలో బిల్లు కట్టే స్థోమత ఉన్నవారికి కూడా అందించడం అసలు పథకం సార్థకతను ప్రశ్నించే విధంగా ఉందన్న విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు పునఃసమీక్షించాల్సిన అవసరాన్ని సుప్రీం కోర్టు స్పష్టం చేస్తోంది. వాస్తవానికి ఉచిత పథకాలు సమాజానికి ప్రమాదమే. ఎప్పుడు ప్రమాదం అంటే అన్నీ ఉన్నవారికి కూడా ఇచ్చినప్పుడు, కడుపునిండా తినే స్థోమత ఉన్నవాడికి ఇచ్చినప్పుడు, ఈ ఉచితాలు తప్పక నిరుపయోగమే. కానీ బొక్కలుతేలి ఆకలిని అలవాటుగా మార్చుకుని తన దైనందిన జీవితాన్ని తప్పక కొనసాగిస్తున్న పేదవానికి ఉచితం అందితే అది తప్పక అమృతం అవుతుందే కానీ విషం కాదు. మన తెలంగాణ రైతాంగం అంటేనే రాష్ట్రం ఏర్పడే నాటికి ఒక రకమైన అభిప్రాయం అప్పుల ఊబిలు, ఉరికొయ్యలు, పురుగుల మందు డబ్బాలు, -బీడు భూములు, కరెంటు కోతలు, అడుగంటిన బోరుబావులు ఇది ఒక్క మాటలో చెప్పాలంటే మన రైతుల సమగ్ర స్వరూపం. ఏదిఏమైనా రాష్ట్రం ఏర్పడ్డాక పెట్టుబడికి రైతుబంధు డబ్బులు మాత్రం ఒక గొప్ప ధీమాను కల్పించాయని చెప్పడానికి ఒక్కటా రెండా అనేక జీవితాలు నిలువెత్తు నిదర్శనంగా నిలబడి ఉన్నాయి. ఈ పథకం సైతం అమలు విషయంలో దుర్వినియోగం అయింది. ఇప్పటివరకు రైతులకు నష్టం కంటే లాభం ఎక్కువగా చేసిన పథకం ఏదైనా ఉంది అంటే అది ఇదే. రాష్ట్రంలో లక్షలాది మంది వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు ఆసరా పింఛన్ల పథకంతో ప్రతి నెల ఆర్థిక సహాయం అందించడం ప్రభుత్వానికి ఎలాంటి ప్రయోజనం చేకూర్చకపోయినా ఆయా వర్గాలను ఆత్మవిశ్వాసంతో బతకడానికి అవసరమైన ధీమాను ఈ పథకం కల్పించింది. రాజ్యం ఇదొక మానవీయ పథకంగా భావించాలే తప్ప ఉచితంగా పరిగణించవద్దు. పెద్దపెద్ద పారిశ్రామిక కుటుంబాలకు వేలకోట్ల రూపాయల రుణాలను రైట్ ఆఫ్ చేసిన దేశ పాలకులు సైతం ఉచిత పథకాలను విమర్శిస్తున్నారు. తమకు అందని ఉచిత పథకం ఏదైనా వృథానే అనిపించడం మామూలే. అతి ఎప్పుడైనా కొంపకు చేటే అన్నట్లు అనవసరమైన ఉచితం వ్యవస్థ ఉనికికే ముప్పు. ఈ సందర్భంగా మనందరం గుండెల మీద చేయి వేసుకుని ఆలోచించాల్సిన ఒక విషయం ఏంటంటే ఉచిత హామీల అమలు కోసం ఎంత మొత్తంలో ప్రభుత్వాలు ఖర్చు చేస్తున్నాయి. అందుకు నిధుల సమీకరణ ఎలా జరుగుతుంది అన్న ప్రశ్నలు సంధించుకుని మనకు మనమే సమాధానం చెప్పుకుంటే తప్ప మనకు మనం తెలుసుకోలేం. అర్థం కాదు కూడా ఈ ఉచితాల ముసుగు. సుప్రీం తీర్పు నేపథ్యంలో ఇప్పటికైనా ప్రభుత్వాలు మేల్కొని, ఉచితాలతో ప్రజలను భ్రమల్లోకి నెట్టకుండా, వారి జీవితాల్లో గుణాత్మక మార్పు తీసుకువచ్చే దిశగా ప్రణాళికలు రూపొందించాలి.

# అటవీ సంరక్షణ సామాజిక బాధ్యత



ప్రపంచ అటవీ దినోత్సవం ప్రతి సంవత్సరం మార్చి 21 న నిర్వహించ బడుతుంది. 2012 లో ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశం ప్రకటించినప్పటి నుండి, ప్రపంచ దేశాలు అన్ని రకాల చెట్లు అడవుల ప్రాముఖ్యతపై అవగాహన పెంచడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. 2012, నవంబరు 28న యునెస్కో వారిచే తీర్మానించబడిన ప్రపంచ అటవీ దినోత్సవం, 2013 మార్చి 21న తొలిసారిగా నిర్వహించ బడింది. మానవుల ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక మరియు పర్యావరణ అభివృద్ధికి అడవులు ఎంతో అవసరమని తెల్పడం ప్రపంచ అటవీ దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యం. ప్రస్తుత, ముందు తరాల వారికి అడవుల ప్రాముఖ్యత, ప్రయోజనాలను తెలియ జేయడం కోసం ఈ దినోత్సవం రోజున వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తారు. మానవాళి మనుగడకు అడవులు సోపానాలు. మన జీవావరణ సంపదలు. ఇవి అనేక జీవరాసులకు ఆవాసాలు. పర్యావరణ సమతుల్యానికి పట్టు కొమ్మలు. నదీనదాలకు వర్షాధారాలు. అడవులు మూలికా ఔషధాలకు నిలయాలు. జీవకోటికి ప్రాణ వాయువును అందించడం లోనూ, భూమి కోతను నివారించి భూసారాన్ని పరిరక్షించడం లోనూ ఇవి కీలకపాత్ర పోషిస్తాయి. అందుకే వృక్షో రక్షిత రక్షితః అన్నారు. వృక్షాలను మనం రక్షిస్తే, అవి మనల్ని రక్షిస్తాయి.

రిజర్వు అడవులు: ఇవి ప్రభుత్వం పరిరక్షణలో వుంటాయి. మానవుల, పశువుల సంచారానికి మరియు కలప కొరకు చెట్లును నరకడం ఈ అడవులలో నిషేధం. భారత దేశంలో ఈ అడవులు 40.1 మిలియన్ హెక్టార్లు అనగా 53% వరకు విస్తరించి వున్నాయి. రక్షిత అడవులు: ఇవి ప్రభుత్వం పరిరక్షణలో వున్నప్పటికీ మానవులు, పశువులు సంచారానికి అనుమతి వుంది. అయితే ఈ అడవులకు ఎటువంటి నష్టాన్ని కలుగ చేయకూడదు. భారత దేశంలో ఈ అడవులు 21.5 మిలియన్ హెక్టార్లు అనగా 29% వరకు విస్తరించి వున్నాయి. కేటాయించని అడవులు: ఇవి చెట్లు నరకడానికి, మరియు పశువుల సంచారానికి ఎటువంటి నియమ నిర్బంధాలు లేవు. భారత దేశంలో ఈ అడవులు 13.1 మిలియన్ హెక్టార్లు అనగా 18% మేరకు విస్తరించి వున్నాయి. అడవులు ప్రపంచంలో 4.057 మిలియన్ హెక్టార్ల భూభాగంలో విస్తరించి వున్నాయి. ప్రపంచ అటవీ విస్తీర్ణత లో భారత దేశంలో అటవీ విస్తీర్ణత 1.85% వుంది. అంటే 2% కూడా లేదు. తలసరి అటవీ విస్తీర్ణత 0.05 హెక్టార్లు మాత్రమే వుంది. 2003 ఇండియన్ సెట్ ఫారెస్టు రిపోర్టు ప్రకారం 69.79 మిలియన్ హెక్టార్ల అడవులు భారత దేశ భూభాగంలో విస్తరించి వున్నాయి. ఇది దేశ భౌగోళిక విస్తరణలో 21.23%గా వుంది. ఈ నివేదిక 2013 ప్రకారం అవిభక్త ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో 34.572 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో అడవులు విస్తరించి ఉన్నాయి. రాష్ట్ర భూభాగంలో 22.64% కలిగి వున్నాయి. దేశ అటవీ విస్తీర్ణత ప్రకారం ఆంధ్ర రాష్ట్రం 9వ స్థానాన్ని కలిగి వుంది. ఇక తెలంగాణ రాష్ట్రంలో 29.242 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో అడవులు విస్తరించి ఉండేవి. రాష్ట్ర భూభాగంలో 25.46% మేరకు విస్తరించి ఉండేవి. కానీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ఖమ్మం జిల్లాలోని 327 ముంపు గ్రామాలను ఆంధ్రప్రదేశ్‌లో కలపడం వల్ల రాష్ట్ర అడవుల విస్తీర్ణం 26,903.70 చ.కి.మీ.కు తగ్గింది. ఇది రాష్ట్ర వైశాల్యంలో 23.99 శాతం. దేశ అటవీ విస్తీర్ణతలో 4.22% వరకు విస్తరించి, తెలంగాణ 12వ స్థానాన్ని కలిగి వుంది. ఈ సర్వే ప్రకారం భారత దేశంలో అడవులు ఎక్కువగా వున్న రాష్ట్రలలో మధ్య ప్రదేశ్ మె?దటి స్థానాన్ని రెండవ స్థానాన్ని అరుణాచల ప్రదేశ్ మూడవ స్థానాన్ని ఛత్తీస్ గడ్ రాష్ట్రాలు వరుస స్థానాల్లో వున్నాయి. అత్యధిక అడవులు కలిగిన కేంద్ర పాలిత ప్రాంతాల్లో మె?దటి స్థానంలో నికోబార్ రెండవ స్థానంలో దాద్రా నగర్ హవేలి వున్నాయి. భారత దేశంలో అత్యధిక శాతం అడవులు కలిగిన రాష్ట్రాలు మిజోరం మె?దటి స్థానంలో అరుణాచల ప్రదేశ్ రెండవ స్థానంలో వున్నాయి. దేశంలో అత్య అల్ప శాతం అడవులు కలిగిన రాష్ట్రలు వరుసగా హర్యానా మొదటి స్థానంలో పంజాబ్ రెండో స్థానంలో బీహార్ మూడో స్థానంలో వున్నాయి. అత్యఅల్ప శాతం అడవులు కలిగిన కేంద్ర పాలిత ప్రాంతాలు వరుసగా పుదుచ్చేరి మె?దటి స్థానంలో ఢిల్లీ రెండవ స్థానంలో వున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా ఏటా లక్షా డబ్బై వేల ఎకరాల అడవులు అంతరిస్తున్నట్లు శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. చెట్లును నరికివేసి వాటి నుంచి వచ్చే కలపను ఇంధనంగా వాడటం, పశువుల పచ్చిక బయళ్ళుగా మార్చడం, వంట చెరకు, గృహ నిర్మాణాలు, గృహోపకరణాలకు ఉపయోగించడం, పెరుగుతున్న ప్రపంచ జనాభా అవసరాలను తీర్చడానికి జనావాసాలుగా మార్చడం వంటి చర్యలను అటవీ నిర్మూలనకు కారణాలు. అలాగే అడవుల్లో సంభవిస్తున్న అగ్ని ప్రమాదాలతో విలువైన జాతుల అటవీ సంపదకు నష్టం వాటిల్లుతోంది. భారీ వృక్షాలు, అడవి జంతువులతో పాటు ఆయుర్వేద గుణాలున్న విలువైన మూలికా వృక్షాలు, మొక్కలకు చేటు కలుగుతోంది. సమస్త జీవకోటికి ప్రత్యక్షంగా, పరోక్షంగా అడవులే ఆధారం. అయితే, ప్రస్తుతం అంతరించి పోతున్న అడవులు జీవ వైవిధ్యానికి గొడ్డలి పెట్టుగా మారాయి. ఒకవైపు అక్రమార్కుల చేతిలో పడి అడవులు చిక్కిపోతుంటే, మరోవైపు మానవ తప్పిదాలు అటవీ సంపదకు చేటు చేస్తున్నాయి. వేసవిలో ఏటా అగ్ని ప్రమాదాలకు వృక్ష సంపద ఆహుతవుతోంది. పెరుగుతున్న జనాభా తమ అవ సరాలకు మించి అడవులను నరికివేస్తున్న వైనం. దీంతో ఉష్ణోగ్రతలు పెరిగి జల, వాయు కాలుష్యాలు అధికమై సమస్త జీవరాసుల మనుగడకు ముప్పు వాటిల్లే ప్రమాదముంది. అటవీ నిర్మూలన జరిగిన ప్రదేశాల్లో భూమి కోతకు గురవుతుంది. బంజరు భూమిగా రూపాంతరం చెందుతుంది. వైల్డ్ లైఫ్ యాక్ట్ ప్రకారం భూభాగంలో 33 శాతం అడవులు ఉండాలి. ప్రస్తుతం 24.12 శాతం మాత్రమే ఉన్నాయి. ఇది చాలా విచారించదగ్గ విషయం. అంతరించి పోతున్న వాటిని కాపాడు కోవలసిన బాధ్యత అందరిపైనా ఉంది. అడవుల రక్షణ బాధ్యత అందరిది.

# తెలుగుతనానికి నిర్వచనం తుమ్మల సీతారామ మూర్తి



అచ్చ తెలుగు మాటలతో అందమైన పద్యాలు అల్లగలిగిన ఆధునిక కవుల్లో ఆయనను మించిన వారు లేరంటె అతిశయోక్తి కాదు. కవిగా, పండితుడిగా, తనకు తానే తీర్చిదిద్దుకొన్న ప్రతిభాశాలి ఆయన. భాషాపరంగా ఆయన సంప్రదాయ బద్ధుడైనా భావనా పరంగా ఆధునికులు. అచ్చమైన గాంధేయవాది. తెలుగుదనం మూర్తీభవించిన, తెలుగు భాషానురక్తి కలిగిన జాతీయోద్యమ కవి. ఆయనే అభినవ తిక్కన బిరుదాంకితుడు తుమ్మల సీతారామమూర్తి. సౌమ్యశీలి, నిరాడంబరుడు, గాంధేయవాది, తెలుగు రైతుబిడ్డ, ఆధునిక పద్య కవుల్లో అన్నింటా ముందుండి తెలుగు భాషానురక్తి కలిగిన మహా కవి. తుమ్మల సీతారామమూర్తి 1901 డిసెంబర్ 25 న గుంటూరు జిల్లా చెరుకుపల్లి మండలంలోని కావూరు గ్రామంలో జన్మించారు. ఆయన తల్లిదండ్రులు చెంచమాంబ, నారయ్య. తాడేపల్లి వెంకటప్పయ్య శాస్త్రి, దువ్వూరి వెంకటరమణ శాస్త్రి వంటి ప్రముఖుల వద్ద విద్యనభ్యసించారు. “మహాత్ముని ఆస్థానకవి” అని కట్టమంచి రామలింగారెడ్డితో పలికించుకున్న తుమ్మల, ఆత్మకథ, మహాత్మ కథ వంటి ఆదర్శ ప్రౌఢ కావ్యాలు, ఆత్మార్పణము, రాష్ట్రగానము, ఉదయ గానము, పఠిగ పంట, పైర పంట, శబల, సమదర్శి, నా కథలు వంటి సామాజిక కవిత్వాన్ని అందించారు. 1930లో ఆయన ఆంధ్ర విశ్వవిద్యాలయము నుండి ప్రథమ శ్రేణిలో ఉభయ భాషా ప్రవీణ పట్టాను అందుకున్నారు. చదువు పూర్తయ్యాక, తన స్వగ్రామం కావూరు లోని తిలక్ జాతీయ పాఠశాలలో 1924 నుండి 1929 వరకు ఉపాధ్యాయుడిగా పని చేసారు. 1930 నుండి 1957 వరకు గుంటూరు జిల్లా బోర్డులోని దుగ్గిరాల, బాపట్ల, నిడుబ్రోలు, అప్పికట్ల ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయుడిగా పనిచేసారు. 1920-1930 మధ్య కాలంలో కాంగ్రెసులో చేరి స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నారు. 1922లో జైలుశిక్ష అనుభవించారు. 1928లో తుమ్మల ‘ఆత్మార్పణము’ అనే కావ్యాన్ని రచించారు. 1938 లో ‘సోదరా లెమ్ము, నీ హక్కులందు కొమ్ము’ అని ఆంధ్రరాష్ట్ర సిద్ధి కోసం తన ‘రాష్ట్ర గానం’ ద్వారా తెలుగువారిని వెన్ను తట్టి లేపారు. తెలుగువారి పూర్వవైభవాన్ని ఎలుగెత్తి చాటి ప్రత్యేక రాష్ట్రసాధనకు ప్రబోధించారు. 1840లో ధర్మజ్యోతి అనే ఒక గాథను,1943లో ‘పఠిగి పంట’, 1950లో గాంధీజీ ఆత్మకథకు పద్య అనువాదమైన ‘ఆత్మకథ’ను రచించారు. 1953లో ‘ఉదయగానం’ గావించారు. 1955లో ‘శబిల’ అనే ఖండ కావ్యాల సంపుటిని వెలువ రించారు. తెలుగు సాహిత్య సరస్వతికి శిరోభూషణమైన ‘సంక్రాంతి తలపులు’ ఈ సంపుటి లోనివే. 1957లో ‘గీతాధర్మము’ పేరుతో భగవద్గీతకు అనువాదం చేశారు. భర్తృహరి నీతి శతకాన్ని ‘తెలుగు నీతి’ పేరుతో తెనిగించారు. ‘సర్వోదయ’ సిద్ధాంతాన్ని విశదీకరిస్తూ 1960లో ‘సర్వోదయ గానం’ చేశారు. 1963లో తన అభిరుచులు, ఆదర్శాలు, అనుభవాలు వెల్లడి చేస్తూ ‘నేను’ అనే కావ్యాన్ని,1964లో ‘పైరపంట’, 1967లో ఆదర్శ ప్రాయులైన కొందరు త్యాగ ధనుల గుణగణాలను విశదీకరిస్తూ ‘సమదర్శి’ రచించారు. తుమ్మల కవిత్వంలో గ్రామీణ జీవిత, ఆంధ్రత్వ, భారతీయత్వ, విశ్వమానవత్వ లక్షణాలుంటాయి. ఆయనది ప్రధానంగా ధర్మ ప్రబోధనాత్మక కవిత్వం. తాను తెలుగు వాడననే అభిమానం ఆయనలో ఎక్కువ. తెలుగు జాతి, తెలుగు భాష, తెలుగు చరిత్ర, తెలుగు సంస్కృతి అంటే పులకించి పోయేవారాయన. కాల్పనిక వాదం, మానవీయత, దేశభక్తి అనే మూడు ప్రధాన అంశాలతో సీతారామ మూర్తి గారు తన రచనలను కొనసాగించారు. అనేక నాటకాలు, హరికథలు కూడా రచించారు. తెలుగు భాషా సాహిత్యాలకు ఆయన చేసిన సేవలను కీర్తిస్తూ, ఘన సన్మానం చేసి ‘అభినవ తిక్కన’ అనే బిరుదును ఇస్తే, వినయ పూర్వకంగా, తాను తిక్కన అంత ఘనుణ్ణి కాదని, ‘తెలుగు భాషకు సేవకుడను’ అనే అర్థం వచ్చేలా ‘తెనుగు లెంక’ అని పేరు పెట్టుకున్న మహాకవి తుమ్మల సీతారామమూర్తి చౌదరి. రైతు జీవితానికి కావ్య గౌరవం కల్పించి, తెలుగు నుడికారానికి ప్రాణంపోసి, తెనుగు దనానికి నిర్వచనంగా నిలిచిన తుమ్మలను కొంగర జగ్గయ్య ‘కళా తపస్వి’గా సంభావించారు. ఒకనాడు వెండి తెర నాయకుడైన చిత్తూరు నాగయ్యకు తుమ్మల అభిమాన కవి. 1949 నిడుబ్రోలులో -గజారోహణము, గండ పెండేరము, కనకాభిషేకము, సువర్ణ కంకణము; 1960లో అఖిల భారత తెలుగు రచయితల మహాసభ సత్కారము; 1967లో ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ విశిష్ట సభ్యత్వ ప్రదానము; 1969లో కేంద్ర సాహిత్య అకాడమీ బహు మానము; 1969లో ఆంధ్ర విశ్వ విద్యాలయము “కళాప్రపూర్ణ” బిరుదుతో సత్కారము; 1984 మద్రాసులో శ్రీ ఎల్. వి. రామయ్య చారిటీస్ జాతీయకవి అవార్డు; 1985 లో నాగార్జున విశ్వ విద్యాలయం నాగార్జున విశ్వ విద్యాలయము “డాక్టర్ ఆఫ్ లెటర్స్” (డి.లిట్) బిరుదుతో సత్కారము పొందారు. నాటి యువ కవులను ఉద్దేశించి...వచనము గేయము ఆధారముగా చేసుకొని యువ కవులు వ్యవహారిక భాషలో కవిత్వము వ్రాయుచున్నారు. వీరిలో శ్రీశ్రీ వంటి సిద్ధహస్తులు కొందరున్నారు. భాషా మార్గము ఏదైనను రచయిత లోతుగా సాహిత్య కృషి చేసినపుడే పది కాలాల పాటు అది చరిత్రలో నిలుచును. మా తరం వారు చదివినంత గట్టిగా నేటి యువతరం కావ్య పఠనం చేయడం లేదు. పత్రికల నిండా ఏదో రాస్తున్నారు’ అని తుమ్మల వ్యక్త పరిచిన అభిప్రాయం నేటికీ అక్షరాలా వాస్తవమని అనిపించక మానదు. 1990 మార్చి 21న గుంటూరు జిల్లా బాపట్ల మండలంలోని అప్పికట్ల గ్రామాలో తుమ్మల సీతారామమూర్తి మరణించారు. ఇరవై నాలుగు వేల పద్యాలు వ్రాసినా, ఆయన సాహిత్యం నిరాదరణకు గురవడం శోచనీయం. విద్యార్థులకు పాఠ్యాంశంగా ఆయన రచనలు ఉండక పోవడం తెలుగు సాహిత్యాభిమానులకు బాధాకరం.

## భావోద్వేగాల అంతరాత్మ కవిత్వం

ప్రపంచ కవితా దినోత్సవం ప్రతి సంవత్సరం మార్చి 21న ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటారు. 1999లో యునెస్కో ఈ రోజును అధికారికంగా ప్రకటించింది. ఈ దినోత్సవం లక్ష్యం కవిత్వాన్ని ప్రోత్సహించడం, కవులను గౌరవించడం, భాషా వైవిధ్యాన్ని స్మరించుకోవడం, సాంస్కృతిక సృజనాత్మకతను పురిగొల్పడం. కవిత్వం అనేది మానవ భావజాలానికి అద్భుతమైన ప్రతినిధి. ఇది ప్రేమను, బాధను, ఆశను, విరహాన్ని, సమాజాన్ని, ప్రకృతిని, సత్యాన్ని స్పష్టంగా ప్రతిబింబించగల శక్తివంతమైన సాధనం. కవిత్వం మనసులను ప్రభావితం చేయగలదు. ఒక చిన్న పద్యం ఎంతో గొప్ప మార్పుకు నాంది కావచ్చు. అత్యంత ప్రాచీన సాహిత్య రూపమైన కవిత్వాన్ని మన దేశంలో శతాబ్దాల నుండి గౌరవించడం కొనసాగుతోంది. భారతదేశం లోని అనేక రాజులు కవిత్వాన్ని ప్రోత్సహించి, కవులను ఆదరించారు. కానీ పాశ్చాత్య దేశాలలో కవిత్వానికి గౌరవం 18వ శతాబ్దం నాటికే ప్రారంభమైంది. తొలిసారిగా ఐరోపాలో ‘విర్రీన’ అనే రోమన్ కవికి అంకితంగా అక్టోబరులో కవితా దినోత్సవాన్ని జరిపారు. కవిత్వం యొక్క సామాజిక, సాంస్కృతిక ప్రాముఖ్యతను గుర్తించడం, కవిత్వ పఠనం, రచన, ప్రచురణ, బోధనను ప్రోత్సహించడం, స్థానిక, ప్రాచీన భాషలలో కవిత్వాన్ని ప్రోత్సహించడం, భిన్న సంస్కృతుల మధ్య అవగాహనను పెంచడం, యువ కవులకు ప్రోత్సాహం ఇవ్వడం ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశాలు.

# మైనార్టీలకు రంజాన్ కిట్లు పంపిణీ చేసిన సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

వెల్దండ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సూచన మేరకు పేద ముస్లిం కుటుంబాలకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో,గ్రామ పంచాయతీ అవరణలో సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ సహకారంతో రంజాన్ కిట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ యాదమ్మ వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ, రంజాన్ పండుగను సోదరా భావంతో ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా జరుపుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బస్నమోని శ్రీను ముదిరాజ్, వార్డు సభ్యులు ముదిగొండ కవిత రమేష్, కిష్టాలు, మారేపల్లి మంజుల శ్రీను, శేఖర్, వెంకటేష్, మల్లీశ్వరి రంగనాథం, నాయకులు కొయ్యల పుల్లయ్య, ఈదులపల్లి శీను, తుంగ శీను, మట్ట భరత్ గౌడ్, మైనార్టీ నాయకులు అమిద్, రషీద్, కలీం, మన్సూర్, ఖలీల్, తదితర నాయకులు ఉన్నారు.



## రంజాన్ సందర్భంగా ముస్లిం కుటుంబాలకు తోఫా పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు



పేద ముస్లింలకు
అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండ పల్లి మండల కేంద్రంలో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని పేద ముస్లిం సోదరులు సంతోషంగా పండుగ జరుపుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం రంజాన్ తోఫా ను అందజేస్తోందని మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. వెల్జాల్ లో లబ్ధిదారులకు రంజాన్ తోఫా కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఉపసర్పంచ్ అజీజ్ మాట్లాడుతూ అన్ని మతాల పండుగలను గౌరవించడం మరియు పేదలకు అండగా నిలవడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పవిత్ర రంజాన్ మాసంలో క్రమశిక్షణతో కూడిన ఉపవాస దీక్షలు విజయవంతం కావాలని, నియోజకవర్గ ప్రజలందరికీ అల్లాహ్ ఆశీస్సులు ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం లబ్ధిదారులు ప్రభుత్వానికి, స్థానిక కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.?ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి మాజీ ఎంపీటీసీ జి. శ్రీనివాస్ మూర్తి మాజీ ఉపసర్పంచ్ లు బి నర్సింలు అజీజ్ మండల కాంగ్రెస్ మైనార్టీల అధ్యక్షులు ఎండి ఆరిఫ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు , పి అశోక్ బాబు, వద్దే రాజు, సి లింగం యాదవ్, ఎండి. అబ్బాస్, పుల్జాల విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తి పన్ను బకాయదారులపై కఠిన చర్యలు




రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం జప్తు, వేలం
బకాయలు వెంటనే చెల్లించాలని కమిషనర్ విజ్ఞప్తి

**అగ్ని ధార న్యూస్,(రామగుండం):**

ఆస్తి పన్ను చెల్లించని బడా బకాయదారులపై రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ తెలిపారు. శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఆమె మాట్లాడుతూ, బడా బకాయదారుల జాబితాను సిద్ధం చేసి తదుపరి చర్యల కోసం జిల్లా కలెక్టర్‌కు సమర్పించినట్లు పేర్కొన్నారు. రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం ఆస్తులను జప్తు చేసి వేలం వేయడం ద్వారా బకాయిలను వసూలు చేయనున్నట్లు తెలిపారు. చివరి హెచ్చరికగా రెడ్ నోటీసులు జారీ చేసినప్పటికీ స్పందించని వారిపై ఈ చర్యలు తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు. వేలం ద్వారా వచ్చిన ఆదాయంతో బకాయిలను పూడ్చుకుంటామని తెలిపారు. ఇదిలా ఉండగా, శని, ఆదివారాలు సెలవు దినాలైనా రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో కౌంటర్లు యథావిధిగా పనిచేస్తాయని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఇంటి పన్ను, నల్లా బిల్లు, ట్రేడ్ లైసెన్స్ బకాయిలను వెంటనే చెల్లించాలని పౌరులను కోరారు.

## కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఇల్లు లేని వారికి ఇంటి నిర్మాణం



ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజా చేసిన సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

వెల్దండ మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా వెల్దండ కేంద్రానికి చెందిన గోరటి నాగమ్మ కు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమానికి శుక్రవారం గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకం ఇండ్లు లేని నిరుపేదల పాలిట ఒక గొప్ప వరం అని అన్నారు. కార్యక్రమంలో.. ఉప సర్పంచ్ బస్నమోని శ్రీను ముదిరాజ్, వార్డు సభ్యులు ముదిగొండ కవిత రమేష్, శేఖర్, నాయకులు కొయ్యల పుల్లయ్య, పురుషోత్తం చారి, ఆనంద్, శ్రీనివాస్, మట్ట భరత్ గౌడ్, తదితరులు ఉన్నారు.

## ఇది వాగ్దానాల బడ్జెట్ మాత్రమే ప్రజలకు అమలు కాదు

సర్పంచుల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన మూడవ బడ్జెట్ వాస్తవాలకు దూరంగా, కేవలం వాగ్దానాల బడ్జెట్‌గా మారిందని రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి విమర్శించారు.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 420 హామీల అమలుకు ఈ బడ్జెట్‌లో సరైన కేటాయింపులు చేయలేదని ఆయన ఆరోపించారు. అంతేకాకుండా, గతంలో మాజీ ముఖ్య మంత్రి కె.సి ఆర్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలకైనా తగిన నిధులు కేటాయించకపోవడం విచారకరమని పేర్కొన్నారు. ఈ పరిస్థితులు ప్రజా సంక్షేమంపై కాంగ్రెస్ పార్టీకి ఉన్న నిబద్ధతను, నిజాయితీని చూపిస్తున్నాయని ఆయన అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిజాయితీగా అమలు చేయడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి డిమాండ్ చేశారు.



## కల్వకుర్తి నియోజక వర్గ ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు

ప్రతి ఒక్కరూ సోదరా భావంతో మెలగాలి
కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**



రంజాన్ మాసం అంతా ముస్లిం సోదర సోదరీమణులు ఎంతో భక్తి నిబద్ధతతోని ఉపవాస దీక్షలు ఆచరించి ఆధ్యాత్మిక విలువలను చాటుకున్నారని కల్వకుర్తి నియోజక వర్గ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కల్వకుర్తి నియోజక వర్గశీ లోని ముస్లిం సోదర సోదరీ మణులకు రంజాన్ శు భాకాంక్షలు తెలిపారు.శాంతి సోహర్దత సహనం మరియు పరస్పర గౌరవాన్ని పెంపొందించే ఈ పవిత్ర రంజాన్ పండగ సమాజంలో ఐక్యతను మరింత బలపరచాలని ఆకాంక్షించారు అల్లాహ్ కృపతో కర్తల్ మండల కేంద్రం లోని ప్రతి ముస్లిం సోదర సోదరీమణుల ఇళ్లల్లో సుఖశాంతులు నెలకొని అందరూ ఆరోగ్యంగా ఆనందంగా జీవించాలని సంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి కోరుకున్నారు.

## ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు

ప్రతి ఒక్కరూ సోదరా భావంతో మెలగాలి
తలకొండ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**



రంజాన్ మాసం అంతా ముస్లిం సోదర సోదరీమణులు ఎంతో భక్తి నిబద్ధతతోని ఉపవాస దీక్షలు ఆచరించి ఆధ్యాత్మిక విలువలను చాటుకున్నారని తలకొండ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తలకొండ పల్లి మండల ముస్లిం సోదర సోదరీ మణులకు రంజాన్ శు భాకాంక్షలు తెలిపారుశాంతి సోహర్దత సహనం మరియు పరస్పర గౌరవాన్ని పెంపొందించే ఈ పవిత్ర రంజాన్ పండగ సమాజంలో ఐక్యతను మరింత బలపరచాలని ఆకాంక్షించారు అల్లాహ్ కృపతో కర్తల్ మండల కేంద్రం లోని ప్రతి ముస్లిం సోదర సోదరీమణుల ఇళ్లల్లో సుఖశాంతులు నెలకొని అందరూ ఆరోగ్యంగా ఆనందంగా జీవించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి కోరుకున్నారు.

## డీసీసీ ప్రధాన కార్యదర్శిని సన్మానించిన స్వర్ణకారులు

దేవరకొండ రాజుకు అభినందనలు
సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ

**అగ్ని ధార న్యూస్ ,(పెద్దపల్లి):**

పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన దేవరకొండ రాజు ను స్వర్ణకార, బంగారు వర్తక సంఘ ప్రతినిధులు శుక్రవారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ, తనపై నమ్మకంతో కీలక బాధ్యతలు అప్పగించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ విజయరమణారావు, డీసీసీ అధ్యక్షుడు మక్కన్ సింగ్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. స్వర్ణకారుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటానని సభ్యులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ వెండి బంగారు సంఘ అధ్యక్షులు రంగు శ్రీనివాస్, స్వర్ణకార సంఘ అధ్యక్షులు కట్ట రమేష్, గౌరవ అధ్యక్షులు కాసాల నరసింహచారి, ఉపాధ్యక్షులు సిరికొండ వేణుగోపాల్, కోశాధికారి బాణాల లక్ష్మణ్, ఆల్ ఇండియా సెక్రటరీ కందుకూరి పూర్ణాచారి, రాష్ట్ర కార్యదర్శి మడుపు రామనర్సయ్య, సలహాదారులు కట్ట రాజానందం, ఉపాధ్యక్షులు దేవరకొండ చంద్రమౌళి, మునిగంటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కాటమయ్య దేవాలయ నిర్మాణానికి విరాళం అందించిన ఆశాదీప్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

వెల్దండ మండలం కొట్ర గ్రామంలో నిర్వహిస్తున్న గౌడ కులస్తుల ఆరాధ ద్రవ్యమైన కాటమహేశ్వర దేవాలయ అభివృద్ధికి తాంద్ర గ్రామ సర్పంచ్ రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు కాయితి ఆశాదీప్ రెడ్డి 50,వేల రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ , గౌడ కులస్తుల ఆరాధ్య దైవం శ్రీ కాటమయ్య దేవాలయం నిర్మించడం అభినందనీయమని అన్నారు. దేవాలయ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని ఉద్దేశంతో ఈ విరాళం అందించినట్టు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు శాలువతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు బాదేపల్లి సాయిలు గౌడ్,మడ్డి అంజయ్య గౌడ్,ఉడుత వెంకటయ్య గౌడ్ చలమల్ల సాయిలు గౌడ్, గట్టు నరసింహ గౌడ్, తదితరులు ఉన్నారు.


# అభివృద్ధి పనులపై అదనపు కలెక్టర్ సమీక్ష

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**



వెల్దండ మండలంలోని చోక్కనపల్లి గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద సాగు చేస్తున్న మునగ తోటను అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు జి.వి. శ్యాం ప్రసాద్ లాల్ తో పాటు శుక్రవారం పరిశీలించారు. తోట నిర్వహణ, మొక్కల పెరుగుదల, నీటి వినియోగం వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించి, రైతులకు మరింత సాంకేతిక మార్గదర్శకత అందించాలని అధికారులకు సూచించారు.అనంతరం బొల్లంపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించిన క్యాటిల్ షెడ్‌ను సందర్శించి, పశు సంవర్ధక కార్యకలాపాలకు ఇది ఉపయోగకరంగా ఉండేలా నిర్వహణపై దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. అలాగే గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించి, పనుల నాణ్యతను కాపాడుతూ, నిర్దేశిత గడువులోగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. గుండాల గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించిన సామూహిక మరుగుదొడ్ల సముదాయమునును పరిశీలించారుఈ సందర్భంగా గ్రామస్థులతో మాట్లాడిన ఆయన, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. పనుల్లో పారదర్శకత, నాణ్యత, సమయపాలన పాటించడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఓ, ఎంపీడీవో, ఎంపీవో, ఈసీ, టిఏలు మరియు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకులకు ఘన సన్మానం



శాలువాలు కప్పి ఆత్మీయ సత్కారం

**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ :**

కమాన్ పూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించిన సన్మాన కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు జిల్లా అధ్యక్షులు మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీలో కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన గాండ్ల మోహన్ కు కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిగా నియమించినందుకు జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా జూలపల్లి కి చెందిన శేవ్వ శంకరయ్య ను నియమించినందుకు సన్మాన కార్యక్రమం చేపట్టారు . రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శీను బాబు కు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ కి సన్మాన గ్రహీతలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మల్యాల తిరుపతి మత్స్య శాఖ చైర్మన్ గడప కృష్ణమూర్తి మాజీ మాజీ సర్పంచ్ ఏఎంసీ డైరెక్టర్ దాసరి గట్టయ్య మాజీ ఎంపీటీసీ పిల్లి శేఖర్ గౌడ సంఘం అధ్యక్షులు నగునూరి నరసయ్య కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర బొంపల్లి రాజయ్య గ్రామ శాఖ అధ్యక్షులు కొంతం శ్రీనివాస్ సిద్ది పల్లె గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోనాల సత్యం, అన్నవేని లక్ష్మీరాజం కమాన్పూర్ వార్డ్ మెంబర్స్ మెరుగు కుమార్ తోటి రాజ్ కుమార్ కమ్మగోని అనిల్ మాజీ ఉప సర్పంచ్ బొజ్జ సాగర్ మాజీ వార్డ్ మెంబర్ బొంపల్లి మల్లేష్ మాజీ వార్డ్ మెంబర్ తిరుపతి పిట్టల మత్స్యశాఖ కార్యదర్శి పిడుగు భీమ లింగం సీనియర్ నాయకులు దాసరి రామస్వామి శ్రీ మంథని రామస్వామి కలువల ప్రకాష్ మట్ట నరసయ్య గుడిసెల స్వామి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇనగంటి పాపారావు ప్రభాకర్ రావు కడిపెల్లి సుమన్ యూత్ కాంగ్రెస్ నాయకులు తాజ్ మహమ్మద్ మహమ్మద్ గఫూర్ దాసరి రామచంద్ర సంతోష్ చిప్పకుర్తి కనకయ్య ఇదినూరి ఎల్లయ్య మల్యాల రాజేష్ మల్యాల చిన్న తిరుపతి దాసరి రాజేష్ యాదవ సంఘం అధ్యక్షులు గెల్లి లింగయ్య మాదాసు విజయ్ బోనాల పవన్ అయిలీ సత్తయ్య నూతి కుమారస్వామి బోనాల స్వామి పల్లె రమేష్ బొనగాని వీరయ్య బత్తిని శ్రీనివాస్ గర్రెపల్లి వెంకన్న ఇనగంటి గోపాలరావు కాంపల్లి సతీష్ జమల్పురి చందు, నల్లెల్లి శంకర్, సామ్రాట్ అదేపు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీపీసీ ప్రాంత కార్పొరేటర్లకు సన్మానం



విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం అభినందనలు

ప్రజా సమస్యల పరిష్కారానికి సహకరించాలని విజ్ఞప్తి

**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):**

ఎన్టీపీసీ ప్రాంతంలో ఇటీవల ఎన్నికైన మున్సిపల్ కార్పొరేటర్లను ఎన్టీపీసీ విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం బాధ్యులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. సంఘం అధ్యక్షుడు ఆకుల రాంకిషన్, కార్యదర్శి చెప్యాల శ్రీపతి రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎన్టీపీసీ పట్టణ కార్పొరేటర్ కవిత వెంకట్ రెడ్డి, కృష్ణనగర్ కార్పొరేటర్ స్వప్న ప్రియ భరత్ గౌడ్, అన్నపూర్ణ కాలనీ కార్పొరేటర్ భూలక్ష్మి లింగమూర్తి లను అభినందించి శాలువాలు కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ, అవసరమున్న వారికి రేషన్ కార్డులు, పెన్షన్లు, ఇతర ప్రభుత్వ పథకాల లబ్ధి కల్పించడంలో కార్పొరేటర్లు చురుకుగా పనిచేసి ప్రాంత అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రేవా సీనియర్ నాయకులు తిరుమల సురేందర్, దుర్గం నర్సయ్య, మంగళంపల్లి రామ్ నారాయణ, డి.ఎన్. పోచయ్య, డి. లాలయ్య, ఈ. వెంకటేశ్వర్లు, అంబటి సత్యనారాయణ, కొమ్ము గోపాల్, కల్వల రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.

# సత్యశోధక్ సమాజ్ -అణగారిన వర్గాల ఆత్మగౌరవ ప్రస్థానం

సమతా సైనిక దళ్ తెలంగాణ

రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ మార్షల్ దుర్గం నగేష్

**అగ్నిధార న్యూస్ ,(హైదరాబాద్) :**

భారతీయ సామాజిక చరిత్రలో 1877 మార్చి 20వ తేదీకి ఒక ప్రత్యేకమైన, చారిత్రక ప్రాధాన్యత ఉంది. మహాత్మా జ్యోతిరావు పూలే స్థాపించిన "సత్యశోధక్ సమాజ్" తన వార్షిక నివేదికను ప్రజల ముందుకు తీసుకురావడానికి, వివిధ వార్తాపత్రికలకు పంపిన రోజు ఇది. ఈ సందర్భం కేవలం ఒక సంస్థ యొక్క పనితీరును వివరించడం మాత్రమే కాదు, అణగారిన వర్గాల గొంతుకగా, ఆత్మగౌరవ ప్రతీకగా ఆవిర్భవించిన ఒక సామాజిక విప్లవ ప్రస్థానాన్ని చాటిచెప్పిన రోజు. వివక్షపై తిరుగుబాటు: మహాత్మా పూలే 1873 సెప్టెంబర్ 24న మహారాష్ట్రలోని పుణేలో సత్యశోధక్ సమాజ్‌ను (సత్య అన్వేషకుల మండలి) స్థాపించారు. శతాబ్దాలుగా వేళ్లూనుకున్న కుల వివక్షను, అంటరానితనాన్ని రూపుమాపడమే ఈ సంస్థ ప్రధాన లక్ష్యం. అజ్ఞానం, మూఢనమ్మకాలలో మగ్గుతున్న సామాన్యులను విముక్తులను చేసి, వారిలో హేతుబద్ధమైన ఆలోచన (=ఫ్ఱశీఖఱశ్రీ ఙష్ట్రఱఅఎఱఅస్త్ర) పెంపొందించడం ద్వారా ఆత్మగౌరవాన్ని రక్షించడానికి పూలే ఈ వేదికను నిర్మించారు. హేతుబద్ధమైన ఆరాధన:సత్యశోధక్ సమాజ్ ప్రధానంగా విగ్రహారాధనను, పురోహిత వ్యవస్థ ఆధిపత్యాన్ని వ్యతిరేకించింది. భగవంతుడిని ప్రార్థించడానికి మధ్యవర్తులు అవసరం లేదని, ప్రతి మనిషి నేరుగా దైవాన్ని ఆరాధించవచ్చని పూలే ప్రబోధించారు. శూద్రులు, అతి-శూద్రులకు సమాన హక్కులు కల్పించాలని ఆయన పోరాడారు. విజ్ఞానం ద్వారానే సామాజిక అభివృద్ధి సాధ్యమవుతుందని నమ్మారు. పారదర్శకమైన ప్రస్థానం:1877 మార్చి 20న వార్షిక నివేదికలను పత్రికలకు విడుదల చేయడం పూలే సామాజిక విప్లవ వ్యూహంలో భాగం. తాము చేస్తున్న కార్యక్రమాలను, సమాజంలో వస్తున్న మార్పులను పారదర్శకంగా ప్రజలకు వివరించడం ద్వారా మరింత మందిని ఉద్యమంలో భాగస్వామ్యం చేయడమే ఆయన లక్ష్యం. అప్పటి మీడియాను వాడుకుంటూ, అట్టడుగు వర్గాల సమస్యలను చర్చకు తీసుకురావడంలో సత్యశోధక్ సమాజ్ విజయం సాధించింది. డా. అంబేద్కర్ గారికి మార్గదర్శకం:మహాత్మా పూలే ప్రారంభించిన ఈ సామాజిక విప్లవం తర్వాతి కాలంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వంటి మహనీయులకు మార్గదర్శకంగా నిలిచింది. అవిద్యను పారద్రోలి, జ్ఞానాన్ని ఆయుధంగా మలుచుకోవాలని పిలుపునిచ్చిన పూలే ఆశయాలు, సత్యశోధక్ సమాజ్ నివేదికల రూపంలో చరిత్రలో పదిలంగా ఉన్నాయి. కుల రహిత, సమానత్వ సమాజం కోసం వారు వేసిన పునాదిపైనే నేటి ఆధునిక భారతదేశం నిర్మించబడుతోంది.



పూలే, సత్యశోధక్ సమాజ్ స్ఫూర్తి నేటికీ ఎంతో ఆవశ్యకమని, వారి ఆశయాల సాధనలో మనమందరం భాగస్వామ్యం కావాలని సమతా సైనిక దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ మార్షల్ దుర్గం నగేష్ పిలుపునిచ్చారు.

# మార్చి 22న 'సేవ్ సింగరేణి' పోరు జాత విజయవంతం చేయాలి

కార్మిక సమస్యల పరిష్కారానికి ఉద్యమం

ఏఐటీయుసి పిలుపు

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):**

సింగరేణి కార్మికుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిర్వహిస్తున్న 'సేవ్ సింగరేణి' పోరు జాతను మార్చి 22న గోదావరిఖనిలో విజయవంతం చేయాలని ఏఐటీయుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం గోదావరిఖని భాస్కర్‌రావు భవన్‌లో జరిగిన ఏఐటీయుసి ఆర్జీ-1 బ్రాంచి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సింగరేణి యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సమస్యలను నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆరోపించారు. ఈ నేపథ్యంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయుసి ఆధ్వర్యంలో మార్చి 18 నుంచి 30 వరకు గోలేటి నుంచి కొత్తగూడెం వరకు 'సేవ్ సింగరేణి' పోరు జాత నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోరు జాత మార్చి 22న గోదావరిఖని చేరుకుంటుందని, కార్మికులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఇప్పటికే మార్చి 17న గనుల విభాగాల వద్ద ధర్నాలు నిర్వహించి అధికారులకు వినతిపత్రాలు సమర్పించినట్లు తెలిపారు. మరింతగా, ఈ పోరు జాతలో ఏఐటీయుసి నాయకులు, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, ఉప ప్రధాన కార్యదర్శులు వై.వి.రావు, కే.వీరభద్రం, ముస్కె సమ్మయ్య తదితరులు పాల్గొని కార్మిక వ్యతిరేక విధానాలపై అవగాహన కల్పిస్తారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఏఐటీయుసి కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, మాదన మహేష్, రంగు శ్రీను, సిపిఐ నగర కార్యదర్శి కనకరాజు, ఎం.ఎ. గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో సుబ్బి రాజా మృతి

హైదరాబాద్ ఆసుపత్రిలో కన్నుమూసిన సామాజిక కార్యకర్త..

**అగ్ని ధార న్యూస్, ( రామగుండం):**

రామగుండం ప్రాంతానికి చెందిన సామాజిక కార్యకర్త సుబ్బి రాజా గుండెపోటుతో హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రిలో మృతి చెందారు. చికిత్స పొందుతూ ఆయన కన్నుమూసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సీనియర్ బిల్లింగ్ ప్లానర్‌గా, సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ సమాజానికి సేవలందించిన సుబ్బి రాజా మరణం స్థానికంగా విషాదాన్ని నింపింది. ఆయన మృతిపై పలువురు నాయకులు, కార్యకర్తలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సేవా దృక్పథంతో ప్రజల మధ్య గుర్తింపు పొందిన ఆయన ఆకస్మిక మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# సంఘ బలోపేతానికి కృషి చేసే వారికి నాయకత్వం



యాదవ మహాసభ మండల కమిటీల రద్దు.

ఏప్రిల్ 10 నుంచి కొత్త కమిటీల ఏర్పాటు

**అగ్ని ధార న్యూస్ ,(పెద్దపల్లి):**

అఖిల భారత యాదవ మహాసభ బలోపేతానికి కృషి చేసే నాయకత్వానికే బాధ్యతలు అప్పగిస్తామని జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సందనవేని రాజేందర్ తెలిపారు. యాదవ చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జిల్లా అధ్యక్షుడు మేకల మల్లేశం యాదవ్ ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లాలోని అన్ని మండల కమిటీలను రద్దు చేసినట్లు ప్రకటించారు. ఏప్రిల్ 10 నుంచి 13 మండలాలకు కొత్త కమిటీలను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. మహిళ, యువజన, ఇతర విభాగాలకు కూడా కమిటీలను ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. యాదవ విద్యార్థి వసతిగృహ నిర్మాణానికి మల్లేశం యాదవ్ రూ.40 లక్షల విరాళం ప్రకటించినందుకు జిల్లా యాదవ సంఘం తరఫున కృతజ్ఞతలు తెలిపారు. భవన నిర్మాణానికి జిల్లాలోని యాదవ వ్యాపారులు, కాంట్రాక్టర్లు, ఎన్నారైలు, ఉద్యోగులు సహకరించాలని కోరారు. ట్రస్ట్ చైర్మన్ మారం తిరుపతి యాదవ్ మాట్లాడుతూ, గత పదేళ్లుగా యాదవ చారిటబుల్ ట్రస్ట్ పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పేదలకు అండగా నిలుస్తోందన్నారు. మార్చి 31లోగా సభ్యత్వం పొందాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో చిలారపు పర్వతాలు యాదవ్, పెగడ రమేష్, గొడుగు రాజ్‌కుమార్, వేల్పుల నాగరాజ్, గుంపుల ఓదెల, బత్తిని లక్ష్మణ, మారం వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# 'అంకెల గారడీ.. అభూత కల్పన'

రాష్ట్ర బడ్జెట్‌పై విమర్శలు

విద్యాశాఖకు మొండిచేయి చూపిన ప్రభుత్వం

స్పష్టత లేని కేటాయింపులు, ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని ఆరోపణలు.

**అగ్నిధార న్యూస్, ( హైదరాబాద్):**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్ వాస్తవికతకు దూరంగా ఉందని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య విమర్శించారు. మొత్తం రూ.3,24,234 కోట్లతో ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్‌లో ఏ రంగానికీ సరైన ప్రాధాన్యత ఇవ్వలేదని ఆయన అభిప్రాయపడ్డారు. మండలి మీడియా పాయింట్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ బడ్జెట్‌లో క్లారిటీ, సరైన లెక్కలు కనిపించడం లేదని, "అంకెల గారడీ, అభూత కల్పన"గా ఉందని విమర్శించారు. విద్యాశాఖకు తక్కువ కేటాయింపులు విద్యాశాఖకు కేవలం 8 శాతం మాత్రమే కేటాయించడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. గత ఏడాదితో పోలిస్తే స్వల్ప పెరుగుదల మాత్రమే ఉండటం వల్ల విద్యారంగంపై ప్రభుత్వ నిర్లక్ష్యం స్పష్టమవుతోందన్నారు. కేంద్ర బడ్జెట్ సగటు కంటే కూడా తక్కువ కేటాయింపులు చేయడం బాధాకరమని తెలిపారు. రాష్ట్రంలోని పాఠశాలల్లో మౌలిక వసతుల కొరత, ఉపాధ్యాయుల ఖాళీలు, నియామకాలపై స్పష్టత లేకపోవడం వంటి సమస్యలను ఆయన ప్రస్తావించారు. హాస్టల్ విద్యార్థుల డైట్ ఛార్జీలు పెంచడం, యంగ్ ఇండియా స్కూల్ ఆలోచన మంచిదేనని, కానీ ప్రస్తుత పాఠశాలలను అభివృద్ధి చేయాలని సూచించారు.

### ఉద్యోగులు, ఆరోగ్యరంగంపై ఆందోళన

ఉద్యోగ, ఉపాధ్యాయ నియామకాలపై స్పష్టత లేకపోవడం, రిటైర్డ్ ఉద్యోగుల బకాయిల ప్రస్తావన లేకపోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు. వైద్య, ఆరోగ్యశ్రీ రంగాలకు కేటాయింపులు కూడా తక్కువగానే ఉన్నాయని విమర్శించారు. ఇప్పటికే ఆరోగ్యశ్రీ బకాయిలు భారీగా ఉన్న నేపథ్యంలో ప్రస్తుత కేటాయింపులు సరిపోవని అభిప్రాయపడ్డారు.

### మూసీ ప్రాజెక్టుపై ప్రశ్నలు

మూసీ ప్రక్షాళన కోసం రూ.1000 కోట్లు కేటాయించడం సరేనని, అయితే బాధితులకు పరిహారం, పునరావాసంపై ముందుగానే స్పష్టత ఇవ్వాలని సూచించారు. ప్రజాభిప్రాయం తీసుకుని ముందుకు సాగాలని తెలిపారు. ప్రజలకు లాభం లేకుండా బడ్జెట్ మొత్తంగా ఈ బడ్జెట్ ప్రజా వ్యతిరేకం, కార్పొరేట్ ప్రయోజనాలకు అనుకూలమని, ప్రజలకు ఉపయోగపడే విధంగా లేదని మల్క కొమరయ్య ఆరోపించారు.

# డీసీసీ సభ్యుడిగా పరమేశ్.

**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి :**

టీపీసీసీ ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యుడిగా పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన సూత్రపు పరమేశ్ ను నియామకమయ్యారు. టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ విడుదల చేసిన జిల్లా కార్యవర్గంలో ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా చోటు దక్కింది. పరమేశ్ నియామకం పట్ల పలువురు కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. కాగా తన నియామకానికి సహకరించిన పెద్దపల్లి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ విజయ రమణారావు, జిల్లా అధ్యక్షులు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ లకు పరమేశ్ కృతజ్ఞతలు తెలిపారు. విప్ విజయ రమణారావు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని పరమేష్ తెలిపారు.



# కార్మిక సంక్షేమాన్ని విస్మరించిన రాష్ట్ర బడ్జెట్

సీఐటీయూ..

వేతనాల పెంపు, భద్రతపై హామీలు అమలు కాలేదని విమర్శ

బడ్జెట్ సవరణకు డిమాండ్

**అగ్నిధార న్యూస్ ,(పెద్దపల్లి):**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026--27 బడ్జెట్‌లో కార్మిక సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు విమర్శించారు.

శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు కార్మికులకు వేతనాలు పెంచడం, పని భద్రత కల్పించడం, పని భారం తగ్గించడం, కనీస వేతనాలను అమలు చేస్తామని హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. అయితే అధికారంలోకి వచ్చిన తరువాత రెండు బడ్జెట్లు ప్రవేశపెట్టినా, ఏ రంగంలోని కార్మికులకూ వేతనాల పెంపు జరగలేదని పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లాలో సింగరేణి, ఎన్టీపీసీ, ఆర్ఎఫ్‌సీఎల్, బసంత్‌నగర్ ప్రాంతాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల వేతన సవరణలు చేయలేదని అన్నారు. అలాగే గ్రామపంచాయతీ, అంగన్వాడీ, మున్సిపల్, ఆశా, మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలు పెంచలేదని తెలిపారు. హమాలీలు, భవన నిర్మాణ కార్మికులు, ప్రైవేట్ రవాణా తదితర అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమాన్ని కూడా ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను రెండు సంవత్సరాలుగా అమలు చేయకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. ప్రస్తుత బడ్జెట్‌లో కూడా కార్మికులకు మొండిచేయి చూపిందని, వెంటనే బడ్జెట్‌ను సవరించి కార్మికులకు ఇచ్చిన వేతనాల పెంపు హామీలను అమలు చేయాలని ప్రభుత్వం వద్ద డిమాండ్ చేశారు.



# ప్రతి కార్యకర్త ప్రభుత్వ విప్పే

**విజ్జన్నకు ఘన స్వాగతం పలికిన పార్టీ శ్రేణులు**
**నిలువెత్తు గజమాలతో సన్మానం**
**పెద్దపల్లి వరకు భారీగా కొనసాగిన బైక్ ర్యాలీ**

అగ్నిధారన్యూస్ పెద్దపల్లి సుల్తానాబాద్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో ప్రభుత్వ విప్ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం పెద్దపల్లి కి వచ్చిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కు పార్టీ శ్రేణులు అడుగడుగునా నీరాజనంతోభారీ బైక్ ర్యాలీ కాంగ్రెస్ జెండాలతో ఘన స్వాగతం పలికారు. సుల్తానాబాద్ మండలం దుబ్బ పల్లి వద్ద పార్టీ శ్రేణులు బాణాసంచా పేల్చి భారీ బైకురాలి తో ఘన స్వాగతం పలికారు. బాణసంచాలు పేలుస్తూ ఉత్సాహంగా ర్యాలీ కొనసాగింది మండలంలోని భూపతిపూర్, గర్రెపల్లి, కాట్నపల్లి, శాస్త్రి నగర్ ల తో పాటు సుల్తానాబాద్ న్నుండి పెద్దపల్లి వరకు ర్యాలీ ని కొనసాగించారు. పార్టీ శ్రేణులు మాజీ ఎంపీటీసీ వల్ల సురేష్ క్రేన్ సహాయంతో నిలువెత్తు గజ మాల వేయగా పలువురు శాలువాలు గజ మాలలు మహారాజా టోపీలు, శాలువాలు తల్వార్ల ను అందించి సత్కరించారు. మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో కాసేపు ఆగి పార్టీ శ్రేణులు ఉత్సాహం నింపారు. కార్యకర్తలు పూలమాలలు వేసిన అనంతరం బైక్ ర్యాలీ పెద్దపల్లికి కొనసాగింది. పెద్దకల్వల రంగంపల్లి కమాన్



చౌరస్తా మీదుగా సాగిన ర్యాలీ జండా చౌరస్తాలో కార్యకర్తలను ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడారు. ఏ పార్టీలో ఉన్న కష్టపడి అంకితభావంతో పనిచేశానన్నారు. పెద్దపల్లి నియోజకవర్గ పరిధిలో మొదటగా జూలపల్లి లో జడ్పిటిసి గా గెలిచి ఎమ్మెల్యేగా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడిగా పని చేశారన్నారు. ఈ ప్రాంత ప్రజలంతా నా కుటుంబ సభ్యులు అన్నారు. నేను ఎమ్మెల్యేగా గెలిచిన ప్రభుత్వ విప్ గా బాధ్యత చేపట్టిన అంత ఈ ప్రాంత ప్రజల కార్యకర్తల ఆదరాభిమానాలే అన్నారు. నియోజకవర్గంలో ఇప్పటికే 1300 కోట్లకు పైగా అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తానన్నారు. స్థానిక మాజీ



ఎమ్మెల్యే ఆయన సోదరుడు రాఘవపురం గ్రామంలో నిర్మించాలనుకుంటున్న జిల్లా కోర్టును దురుద్దేశంతో కొంతమంది లాయర్లను అడ్డుపెట్టుకొని అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించిన అభివృద్ధి నా ధ్యేయం అన్నారు. ప్రతి కార్యకర్త ప్రభుత్వ విప్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్, పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ నూగిళ్ల మల్లయ్య, సుల్తానాబాద్ మున్సిపల్ చైర్ మెన్, బిరుదు రాధాకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ వినుపాల ప్రకాష్ రావు, గోపగాని సారయ్య గౌడ్, సయ్యద్ మస్రత్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత, మండలంలోని సర్పంచులు, మాజీ సర్పంచులు మున్సిపల్ కౌన్సిలర్లు, మార్కెట్ డైరెక్టలు పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## స్టాట్యూ ఆఫ్ యూనిటీని సందర్శించిన జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు



అగ్ని ధార న్యూస్,( రామగుండం):

గుజరాత్ రాష్ట్ర పర్యటనలో భాగంగా జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్ ప్రపంచంలోనే అతిపెద్ద విగ్రహంగా పేరుగాంచిన స్టాట్యూ ఆఫ్ యూనిటీ ను సందర్శించారు. నర్మదా నది ఒడ్డున, సర్దార్ సరోవర్ డ్యామ్ సమీపంలో నిర్మించిన ఈ విగ్రహం 182 మీటర్లు (597 అడుగులు) ఎత్తుతో ప్రపంచంలోనే ఎత్తైన విగ్రహంగా గుర్తింపు పొందింది. భారత ఐక్యతకు ప్రతీకగా నిలిచిన ఈ మహావిగ్రహం, దేశ తొలి ఉపప్రధాని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ స్మారకార్థం నిర్మించబడింది. 2018లో ప్రధాని నరేంద్ర మోదీ ఈ విగ్రహాన్ని ప్రజలకు అంకితం చేశారు. “ఉక్కు మనిషి”గా పేరుగాంచిన పటేల్ గారి సేవలను స్మరించుకుంటూ నిర్మించిన ఈ ప్రాజెక్ట్ ప్రస్తుతం దేశంలో ప్రముఖ పర్యాటక కేంద్రంగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా రాంచందర్ గారు విగ్రహ నిర్మాణ వైభవాన్ని పరిశీలించి, దేశ ఐక్యతను ప్రతిబింబించే ఈ స్మారక చిహ్నం ప్రతి భారతీయునికి గర్వకారణమని పేర్కొన్నారు.

## ఘనంగా ఈటెల రాజేందర్ జన్మదిన వేడుకలు.

**ఆశ్రమానికి రూ.50 వేల విలువైన సామగ్రి పంపిణీ**
**చిన్నారులతో కేక్ కటింగ్, అన్నదానం**

అగ్ని ధార న్యూస్ ,(రామగుండం):

మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్ జన్మదినాన్ని పురస్కరించుకొని రామగుండం నియోజకవర్గంలో సేవా కార్యక్రమాలతో వేడుకలు ఘనంగా నిర్వహించారు.

బీజేపీ రామగుండం ఇంచార్జి కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో స్థానిక తబిత ఆశ్రమంలో ఈ కార్యక్రమం జరిగింది. ఆశ్రమంలోని చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి, అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమానికి సుమారు రూ.50,000 విలువైన వస్తు సామాగ్రిని అందజేశారు. ముఖ్యంగా చిన్నారుల సౌకర్యార్థం కూలర్లు, ఫ్యాన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ, ఈటెల రాజేందర్ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన నాయకుడని తెలిపారు. సాధారణ కుటుంబం నుంచి ఎదిగి ప్రజల కోసం నిరంతరం పోరాడుతూ ప్రజానాయకుడిగా నిలిచారని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి ముందు నుంచే ప్రజా హక్కుల కోసం పోరాడిన నేతగా గుర్తు చేశారు. అలాగే రాష్ట్రంలో మాజీ ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రిగా సేవలందించి అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని పేర్కొన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుని, ప్రస్తుతం పార్లమెంట్ సభ్యుడిగా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రజల సమస్యలను సమీపంగా అర్థం చేసుకుని పరిష్కరించే నాయకుడిగా ఆయన గుర్తింపు పొందారని, రైతులు, కార్మికులు, బలహీన వర్గాల అభ్యున్నతికి కట్టుబడి పనిచేస్తున్నారని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్యతో పాటు బోడకుంట సుభాష్, తడగొండ నరసయ్య, అరిగల శ్రావణ్, జక్కన బాలు, గోగుల రమేష్, చిలువేరు కుమార్, సిలారపు కళ్యాణ్, బూడిద హర్ష, జక్కుల పద్మ, పరకాల మురళి, అంకరి భరత్, పోరండ్ల నాగరాజు, జక్కుల ప్రవీణ్, గంగరాజు, వంశీ, బియ్యాల మహేందర్, మీస వికాస్, పైడిపల్లి విజయ్ గౌడ్, శ్రీకాంత్, సాయి, అరవింద్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇది ఫేక్, రివిజన్, ప్యాబ్రికేటెడ్ బడ్జెట్
## ఒక్కో కుటుంబంపై రూ.9 లక్షల అప్పుమోపారు

రైజింగ్ తెలంగాణ అంటే నిరుద్యోగంలో రైజింగ్ అవుతున్నాం. ఇది ఫేక్, రివిజన్, ప్యాబ్రికేటెడ్ బడ్జెట్ అని తెలంగాణ జాగృతి నేత కవిత అన్నారు. రైజింగ్ తెలంగాణ అంటే నిరుద్యోగంలో రైజింగ్ అవుతున్నాం. 56 శాతం జనాభా ఉన్న బీసీలకు ఇచ్చింది 4 శాతం నిధులే. తెలంగాణ ఉద్యమకారులను పూర్తిగా విస్మరించారని అన్నారు. ఎంబీసీ మినిస్ట్రీ, ఎంబీసీలో వెనుబడిన కులాలకు కార్పొరేషన్లు అన్నారు. ఆ దిశగా ఎలాంటి చర్యలు చేపట్టలేదు. ఈ రాష్ట్రంలో గిరిజన మంత్రి లేని మొదటి ప్రభుత్వం ఇది. మైనార్టీ మంత్రి కూడా మొన్నటి వరకు లేదు. దీనిపై మేము పోరాటం చేస్తే అజారుద్దీన్ కు మంత్రి పదవి ఇచ్చారు. కచ్చితంగా లంబాడా మినిస్టర్ ను కూడా నియమించాలని డిమాండ్ చేస్తున్నాంమని అన్నారు. ఇక 22 లక్షల 50 వేల ఇళ్లు కడతామని చెప్పి వాటికి 5,500 కోట్లు మాత్రమే కేటాయించారు. గతే బడ్జెట్ లో 12 వేల కోట్లు కేటాయిస్తే ఈ సారి 7 వేల కోట్లు తగ్గించారు. అందుకే ఇది విజన్ బడ్జెట్ కాదు. రీ విజన్ బడ్జెట్ మాత్రమే అంటున్నా. 20 వేల కోట్లు అప్పులు రీస్ట్రక్చర్ చేసుకునేలా చేశామని ముఖ్యమంత్రి గొప్పలు చెబుతున్నారు. కేంద్రం ఇచ్చే గ్రాంట్ దాదాపు 20 వేల కోట్లు అని గత బడ్జెట్ లో చెప్పారు. వచ్చింది మాత్రం 11 వేల 120 కోట్లు మాత్రమేనని అన్నారు.

## సన్నిధి రమేష్‌కు ఘన సత్కారం

**తిరుమలలో సన్నిధి శరభయ్య మఠం ఏర్పాటు చేయాలి....**

**యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ కార్యదర్శి పూల వెంకటాద్రి యాదవ్ డిమాండ్...**

**రేణిగుంట** : కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి తొలి దర్శనం మరియు మలి దర్శనం ముగించుకున్న అనంతరం, సన్నిధి రమేష్ మామ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ కార్యదర్శి పూల వెంకటాద్రి యాదవ్, ధర్మవరం రాజన్న, గడ్డమడుగు రఘురామయ్య, లోకేష్ కలిసి రమేష్ మామ ని ఆత్మీయంగా పలకరించి, దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు.? సమితి జాతీయ కార్యదర్శి పూల వెంకటాద్రి యాదవ్ మాట్లాడుతూ, తిరుమలలో సన్నిధి శరభయ్య పేరిట ప్రత్యేకంగా ఒక మఠాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే టీటీడీ పాలకమండలిలో సన్నిధి యాదవులకు సంబంధించి ఒకరికి శాశ్వతంగా బోర్డు మెంబర్‌గా అవకాశం కల్పించాలని, ఈ మేరకు టీటీడీ బోర్డు తక్షణమే నిర్ణయం తీసుకోవాలని కోరారు. స్వామి వారి సేవలో తరతరాలుగా కొనసాగుతున్న యాదవుల హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం మరియు టీటీడీపై ఉందని ఆయన స్పష్టం చేశారు. భక్తిభావంతో పాటు సామాజిక హక్కుల సాధన దిశగా సాగిన ఈ భేటీ ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది.

## మీ ప్రత్యేకతను చూపినప్పుడే విజయం

**ప్రజాప్రయోజనమే లక్ష్యంగా పని చేయాలి**

**గ్రూప్- 1కు ఎంపికైన వారికి హైడ్రా కమిషనర్ దిశానిర్దేశం**

**హైదరాబాద్ :** 'ఎంతో కష్టపడి చదువుకుని గ్రూప్ - 1 ఉద్యోగాలకు ఎంపికయ్యారు. పలు శాఖల్లో అధికారులుగా మీరు విధులు నిర్వహించనున్నారు. మీనే మీ విభాగాల్లో ప్రత్యేకతను చాటాలి. అధికారులపై ప్రజలకు నమ్మకం కలిగేలా మీ చర్యలుండాలి. మీ ప్రతి చర్య పారదర్శకంగా ఉండాలి.. ప్రజాప్రయోజనమే లక్ష్యంగా ఉండాలి. ప్రజలకు పూర్తి అవగాహన ఉంటే.. పరిపాలన సులభమౌతుంది. వారి మద్దతు కూడా సంపూర్ణంగా అందుతుంది. చరిత్రను ఫాలో అయి.. మీ విభాగాల్లో ఎవరికి వారు కొత్త చరిత్రను సృష్టించాలి ' అని హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ గారు అన్నారు. గ్రూప్ -1 కేడర్‌కు ఎంపికైన ఉద్యోగుల శిక్షణ కార్యక్రమంల భాగంగా శుక్రవారం డా. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో హైడ్రా కమిషనర్ మాట్లాడారు. హైడ్రా కార్యకలాపాలను వివరించారు.

# ప్రతి సోమవారం మండల స్థాయి అధికారి
# గ్రీవెన్స్‌కు హాజరు కావాల్సిందే

**నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు .**

**జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్**

**పిజిఆర్ఎస్‌కు 43 అర్జీలురెవెన్యూ క్లినిక్‌కు 9 అర్జీలు**

**పాడేరు :** సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 43, రెవెన్యూ క్లినిక్ కు 9 వినతులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్నా జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్ , ఇంచార్జి డిఆర్ఓ అంబేద్కర్, ఇంచార్జి ఆర్డిఓ లోకేశ్వరావు లతో కలసి సంయుక్తంగా వివిధ మండలాల, గ్రామాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులు స్వీకరించారు. అర్జీ దారుల నుండి స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత శాఖ అధికారులకు అందించి త్వరితగతన పరిష్కరించాలని ఆదేశించారు. రెవెన్యూ సంబంధిత భూ సమస్యలను తక్షణమే పరిష్కరించుటకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నందు ప్రత్యేకంగా రెవెన్యూ క్లినిక్ ని నిర్వహించడం జరుగుతుందని మండల రెవెన్యూ అధికారులు, డిప్యూటీ తాసిల్దారులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, సర్వేయర్లు, విలేజి రెవెన్యూ ఆఫీసర్లు సంబంధిత సిబ్బంది అందుబాటులో ఉంటారని, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా ఫిర్యాదులను స్వీకరించడం, పరిష్కరించడం జరుగుతుందని కొన్ని రకాల ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించడం, పరిష్కరం కానీ ఫిర్యాదులను ఎంత గడువు గడువులోగా పరిష్కరిస్తారో తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం మండల స్థాయిలో ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా పరిష్కార వేదిక నిర్వహించాలని ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని అలా లేని ఎడల వారిపై తగు చర్యలు ఉంటాయని తెలిపారు. మండల స్థాయిలో వచ్చే అర్జీలను మండల్ స్థాయి లోనే పరిశీలించినట్లయితే, జిల్లాస్థాయిలో ప్రజా ఫిర్యాదులు తగ్గుతాయని తద్వారా వాటిని వెంటనే పరిష్కరించగలరని తెలిపారు. ముఖ్యమంత్రి, ఉప



ముఖ్యమంత్రి, మంత్రులు, శాసనసభ్యులు, ప్రజా ప్రతినిధుల నుండి వచ్చే గ్రీవెన్స్ ను కూడా నిర్ణీత గడువులోపు అర్జీ దారంతో మాట్లాడే సమస్యను పరిష్కారించి, గ్రీవెన్స్ హోటల్ లో అప్లోడ్ చేసి ఫిర్యాదును క్లోజ్ చేయాలన్నారు. అప్పుడు మాత్రమే పోర్టర్లో పెండింగ్ లేకుండా ఉంటుందని లేకుంటే పదేపదే అప్లికేషన్ రిపీట్ అవుతుందని తెలియజేశారు. గ్రీవెన్స్ లో అర్జితాలు ఇచ్చే అర్జీలు పూర్తిగా పరిశీలించి సంబంధిత శాఖకు పంపే విధంగా చూడాలన్నారు. అర్జిదారులు మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకో వాలని,అర్జీలు నేటికీ పరిష్కారం కాకపోయినా, ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చన్నారు. అర్జీదారులు వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి ఓవవనిీబజీఏ.జీజూ.ఐనీల.తిని (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ ను సంప్రదిం చవచ్చున్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే సమస్యలపై ప్రభుత్వం ప్రత్యక్ష పర్యవేక్షణ చేస్తుందని ఐవి ఆర్ ఎస్ ద్వారా ప్రజల నుండి అభిప్రాయాలను తీసుకుంటుందని, ప్రజల యొక్క ఫిర్యాదులు పరిష్కరించి వారి యొక్క సంతృప్తి స్థాయిలు పెంచాలని, ఈ ప్రక్రియలో జిల్లా అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపించి ఏ స్వర్ణ గ్రామం స్వర్ణ వార్డు కార్యాల యాల నుంచి ఎక్కువ ఫిర్యాదులు వస్తున్నాయో ఆ స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డు కార్యాలయాల పరిధిలో ఉన్నటువంటి ఫిర్యాదుదారులు లతో మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సమస్య ఎందుకు పరిష్కారం కాదో బాధ్యతగా ఫిర్యాదు దారుణకు వివరించాలన్నారు. ప్రత్యేకంగా భూ సంబంధిత సమస్యలపై వచ్చే ఫిర్యాదులపై ప్రత్యేక శ్రద్ధ వహించేటప్పుడు కచ్చితంగా ఫిర్యాదు దారుని భూ రికార్డులను తనిఖీ చేయాలని, ప్రభుత్వం వద్ద ఉన్న సమాచారంతో క్రోడీకరించి సమస్యలను పరిష్కరించాలన్నారు. సమస్యల పరిష్కారంలో అధికారులు అలసత్వం వీడాలన్నారు. మండల స్థాయి అధికారులు సమస్యలను పరిష్కరించుటలో కింది స్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకోవాలన్నారు. పిర్యాధుదా రునితో మర్యాద పూర్వకముగా వ్యవహరించాలని, ఫిర్యాదును ముగించుటలో ఎటువంటి అత్యుత్సాహం ప్రదర్శించరాదని, విధులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# కాటికి పంపేదాకా
# ఆగని కసాయి బంధం


**ప్రాణముండగానే శ్మశానానికి శ్రీధర్**

**రక్తం పంచుకున్నోళ్లే రాక్షసులైతే.. ఇక దిక్కెవరు??**

**భారమనుకున్నారో, బాధ్యత విస్మరించారో గానీ..**

**నిస్సహాయుడిని నిర్దాక్షిణ్యంగా వదిలేసిన వైనం!**

**జగిత్యాల :** కన్నవారు, ఉన్నవారు అండగా నిలవాల్సిన క్లిష్ట సమయంలో కసాయిగా మారిన వైనం జగిత్యాల పట్టణంలో తీవ్ర కలకలం రేపింది. రక్తసంబంధం అని కూడా చూడకుండా, ప్రాణాలతో ఉన్న వ్యక్తిని మృత్యువు ఒడిలోకి నెట్టేలా స్మశానవాటికలో వదిలివెళ్లిన అమానుష ఘటన స్థానికులను గ్భ్రాంతికి గురిచేసింది. వివరాల్లోకి వెళ్తే, శ్రీధర్ అనే వ్యక్తి గత కొంతకాలంగా రెండు కిడ్నీలు పాడై తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఆర్థిక పరిస్థితి సహకరించకో లేక సేవ చేసే ఓపిక లేకనో తెలియదు కానీ, అతని కుటుంబ సభ్యులు అత్యంత దారుణమైన నిర్ణయం తీసుకున్నారు. చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న శ్రీధర్‌ను బతికించుకోవాలని చూడాల్సింది పోయి, ఇక చనిపోతాడనే భావనతో అమానవీయంగా పట్టణంలోని స్మశానవాటికలో పడవేసి వెళ్ళిపోయారు. కనీసం మానవత్వం లేకుండా ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తిని అలా వదిలేయడం స్థానికంగా పెను దుమారం రేపింది. నిజానికి, ఆధునిక సమాజంలో మనుషుల మధ్య మమతలు ఎంతలా మంటగలుస్తున్నాయో చెప్పడానికి ఈ ఘటనే నిదర్శనం. ఆసుపత్రి బెడ్‌పై ఉండాల్సిన వ్యక్తిని, అనాథలా శ్మశానానికి చేర్చడం వెనుక ఉన్న కర్కశత్వం చూసి సభ్య సమాజం ముక్కున వేలేసుకుంటోంది. ప్రాణం పోయే వరకు కూడా కళ్ళల్లో వత్తులు వేసుకుని కాపాడాల్సిన కన్నప్రేమ, ఇక్కడ కాలయముడిగా మారింది. కనీసం అంతిమ సంస్కారాల దాకైనా ఆగలేని ఈ తొందరపాటు, మానవ సంబంధాలలోని డొల్లతనాన్ని ఎత్తిచూపుతోంది. అయితే, స్మశానవాటికలో ఎవరో మూలుగుతున్న శబ్దాన్ని విన్న స్థానికులు అక్కడికి వెళ్లి చూడగా, దీన స్థితిలో ఉన్న శ్రీధర్ కనిపించాడు. మానవత్వం ఇంకా చావలేదని నిరూపిస్తూ స్థానికులు తక్షణమే స్పందించి అతనికి నీళ్లు అందించి, పోలీసులకు సమాచారం ఇచ్చారు. అనంతరం అతడిని హుటాహుటిన చికిత్స నిమిత్తం స్థానిక ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం శ్రీధర్ పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. కన్నవారిని కడదాకా కాపాడాల్సిన కుటుంబ సభ్యులే ఇలాంటి క్రూరమైన చర్యకు పాల్పడటం పట్ల స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సమాజం ఎటువైపు వెళ్తోందని మేధావులు ప్రశ్నిస్తున్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, నిస్సహాయ స్థితిలో ఉన్న వారికి అండగా నిలవాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నా రు. ఈ దారుణంపై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు సమాచారం. ఈ క్రూరత్వానికి పాల్పడిన వారిపై చట్టం తన పని తాను చేయాలని, అనాథలా మారిన శ్రీధర్‌కు మెరుగైన వైద్యం అందించి ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.




# కొరియన్ మ్యూజిక్ స్టార్ట్..

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ కొరియన్ కనకరాజు. మేర్లపాక గాంధీ దర్శకత్వంలో వి క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్టైన్మెంట్ భారీ స్థాయిలో నిర్మిస్తున్న ఈ చిత్రం హర్రర్, కామెడీని రిఫ్రెషింగ్ క్రాస్-కల్చరల్ ట్విస్ట్‌తో బ్లెండ్‌తో తెరకెక్కుతోంది. ఇండియన్, కొరియన్ నేపథ్యాలలో రూపొందుతున్న ఈ చిత్రంలో వరుణ్ తేజ్ ఇంతకు ముందు ఎన్నడూలేని భిన్నమైన పాత్రలో కనిపించనున్నారు. ఇదిలా ఉంటే.. రీసెంట్‌గా టీమ్ ఫైనల్ షెడ్యూల్ అప్డేట్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ షెడ్యూల్‌లో పాటలు, కథలో ముఖ్యమైన కొన్ని సన్నివేశాలను చిత్రీకరించనున్నారని, వరుణ్ తేజ్, రితికా నాయక్, సత్య పాల్గొనున్న ఈ షెడ్యూల్‌ను కొరియాలోని అద్భుతమైన ప్రదేశాల్లో చిత్రీకరించనున్నారని తెలిపారు. ఇక ఉగాది పండుగ సందర్భంగా మరో అప్డేట్ ఇచ్చారు మేకర్స్. ఈ మేరకు వరుణ్ రేడియో పట్టుకున్న ఫొటోను షేర్ చేస్తూ.. 'కొంచెం తీపి, కొంచెం కారం, ఇంకా బోలెడంత స్వాగ్.. ప్రతి రుచితో నిండిన ఒక అద్భుతమైన బ్లాక్‌బస్టర్‌తో కనకరాజు త్వరలో వెండితెరపైకి రాబోతున్నారు' అని తెలిపారు. ఇక రిలీజ్ చేసిన పోస్టర్ ఆధారంగా త్వరలోనే మ్యూజికల్ జర్నీ స్టార్ట్ కాబోతున్నట్లు హింట్ ఇచ్చారు చిత్ర బృందం.

# 'ఒక్క యాంగిల్లోనూ ఫేస్ మ్యాచ్ అవ్వట్లేదే'.. ఆసక్తిగా ట్రైలర్

స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ జీవీ ప్రకాశ్ కుమార్ హీరోగా వస్తోన్న లేటెస్ట్ మూవీ హ్యాపీరాజ్. ఈ చిత్రానికి మరియా రాజా దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీలో తెలుగమ్మాయి శ్రీ గౌరీ ప్రియ హీరోయిన్‌గా కనిపించనుంది. ఈ సినిమాను బియాండ్ పిక్చర్స్ బ్యానర్‌పై జైవర్ధ నిర్మించారు. ఈ మూవీతోనే సీనియర్ హీరో అబ్బాస్ రీ ఎంట్రీ ఇస్తున్నారు. -తాజాగా ఈ సినిమా ట్రైలర్ లాంఛ్ ఈవెంట్ హైదరాబాద్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు ట్రైలర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. ట్రైలర్ చూస్తుంటే ఫుల్ ఫ్యామిలీ అండ్ రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కించినట్లు తెలుస్తోంది. ఓ పెద్దింటి అమ్మాయిని మిడిల్ క్లాస్ అబ్బాయి లవ్ చేస్తే వచ్చే సమస్యలు ఏంటనే కోణంలో తీసినట్లు అర్థమవుతోంది. ముఖ్యంగా సీనియర్ హీరో అబ్బాస్ నటించడం ఈ సినిమాకు మరింత ప్లస్ కానుంది. ఇప్పటికే షూటింగ్ పూర్తయిన ఈ చిత్రం మార్చి 27న థియేటర్లలో సందడి చేయనుంది. ఈ సినిమాకు జస్టిన్ ప్రభాకరన్ సంగీతమందించారు.






# క్రికెట్, క్రైమ్, పాతబస్తీ.. ఇంట్రెస్టింగ్‌గా సుధీర్ బాబు 'గల్లీ' ఫస్ట్ లుక్

టాలెంటెడ్ హీరో సుధీర్ బాబు డిజిటల్ ఎంట్రీ ఇస్తూ నటిస్తున్న సరికొత్త వెబ్ సిరీస్ 'గల్లీ' అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా రాబోతున్న ఈ సిరీస్‌ను ప్రవీణ్ సత్తారు దర్శకత్వం వహిస్తుండగా 'బాహుబలి' వంటి భారీ చిత్రాలను నిర్మించిన ఆర్కా మీడియా వర్క్స్ నిర్మిస్తోంది. హైదరాబాద్‌లోని పాతబస్తీ గల్లీల నేపథ్యంలో ఒక 'మోడరన్-డే వెస్ట్రన్' డ్రామాగా ఈ కథను రూపొందించారు. ఒక హై-స్టేక్స్ గల్లీ క్రికెట్ మ్యాచ్ జరగడానికి ముందు రోజు రాత్రి చోటుచేసుకునే ఉత్కంఠభరిత పరిణామాలు, నేరస్థులు, పోలీసులు మరియు ఆటగాళ్ల మధ్య సాగే దోబూచులాట ఈ సిరీస్‌కు ప్రధాన ఆకర్షణ. ఇందులో సుధీర్ బాబు మునుపెన్నడూ చూడని విధంగా చాలా రఫ్ అండ్ మాస్ లుక్‌లో కనిపించబోతున్నారు. ఆయనతో పాటు సీనియర్ నటుడు జె.డి. చక్రవర్తి, హన్సిక మోట్వానీ, శ్రద్ధా శ్రీనాథ్, ఆదర్శ్ బాలకృష్ణ వంటి భారీ తారాగణం ఈ సిరీస్‌లో కీలక పాత్రల్లో నటిస్తున్నారు. క్రికెట్ వెనుక ఉన్న గ్యాంగ్‌స్టర్ డ్రామాను ప్రవీణ్ సత్తారు తనదైన శైలిలో ఆవిష్కరిస్తున్నారు. ఈ క్రేజీ ప్రాజెక్ట్ త్వరలోనే స్ట్రీమింగ్ కాబోతుంది.



# నోరా ఫతేహీపై ఫత్వా.. అశ్లీల సాహిత్యంపై మత పెద్దల అభ్యంతరం

కన్నడ చిత్రం 'కేడీ: ద డెవిల్'లోని 'సర్కే చునార్ తేరి సర్కే' పాట తీవ్ర వివాదాలకు దారితీసిన సంగతి తెలిసిందే. అయితే ఈ పాటలో నటించిన బాలీవుడ్ నటి నోరా ఫతేహీపై అలీగఢ్‌కు చెందిన ముస్లిం పర్సనల్ దారుల్ ఇఫ్తా అనే మతపరమైన సంస్థ ఫత్వా జారీ చేసింది. ఈ పాటలోని సాహిత్యం ఇస్లామిక్ బోధనలకు విరుద్ధంగా ఉందని సదరు సంస్థ పేర్కొంది. ఇటువంటి ప్రదర్శనలు సమాజంలో తప్పుడు సందేశాన్ని పంపుతాయని, ముఖ్యంగా ముస్లిం యువతను తప్పుదోవ పట్టిస్తాయని వారు తమ ఫత్వాలో పేర్కొన్నారు. మరోవైపు ఈ పాటకు దేశవ్యాప్తంగా వస్తున్న నిరసనల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఈ పాటపై నిషేధం విధిస్తూ నిర్ణయం తీసుకుంది. కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ లోక్‌సభలో ఈ విషయాన్ని ధృవీకరించారు. మరోవైపు ఈ వివాదంపై నోరా ఫతేహీ స్పందిస్తూ.. ఈ పాట హిందీ వెర్షన్‌లో తనకేమీ సంబంధం లేదని ఆమె స్పష్టం చేశారు. మూడేళ్ల క్రితం సంజయ్ దత్ వంటి దిగ్గజ నటుడితో కలిసి నటించే అవకాశం రావడం, అలాగే ఇది 'నాయక్ నహి ఖల్ నాయక్ హూ మై' వంటి ఐకానిక్ సాంగ్ రీమేక్ అని భావించి తాను అంగీకరించానని తెలిపారు. తనకు కన్నడ భాష తెలియదని, మేకర్స్ చెప్పిన అనువాదం అప్పట్లో అభ్యంతరకరంగా అనిపించలేదని ఆమె వివరణ ఇచ్చారు. ధ్రువ సర్జా హీరోగా, ప్రేమ్ దర్శకత్వంలో 1970ల నాటి బెంగళూరు నేపథ్యంతో తెరకెక్కిన 'కేడీ: ద డెవిల్' చిత్రం ఏప్రిల్ 30న విడుదల కానుంది.

ఫత్వా జారీ చేస్తే ఏం అవుతుంది.?

ఇస్లామిక్ పండితులు ఆధారంగా ఏదైనా ఒక విషయంపై ఇచ్చే వివరణే ఫత్వా. ఉదాహరణకు ఒక పాట లేదా సినిమా ఇస్లామిక్ నియమాలకు వ్యతిరేకంగా ఉందని వారు భావిస్తే, దానిని చూడకూడదని లేదా అది తప్పు అని ఫత్వా ఇస్తారు. అయితే ఫత్వాను గౌరవించి, సదరు వ్యక్తిని లేదా విషయాన్ని దూరం పెట్టే అవకాశం ఉంటుంది. దీనివల్ల వ్యక్తుల ప్రతిష్టకు భంగం కలగడం లేదా వారు సామాజికంగా ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుంది. అయితే భారత్ వంటి ప్రజాస్వామ్య దేశాల్లో ఫత్వాకు ఎటువంటి చట్టపరమైన గుర్తింపు లేదు. ఫత్వా జారీ చేసినంత మాత్రాన పోలీసులు ఎవరినీ అరెస్టు చేయలేరు లేదా కోర్టులు దానిని తీర్పుగా పరిగణించవు. రాజ్యాంగం ప్రకారం దేశ చట్టాలే అత్యున్నతమైనవి

# 'క్రేజీ కల్యాణం' నుంచి ఫస్ట్ లుక్



నరేష్ వీకే, అనుపమ పరమేశ్వరన్, తరుణ్ భాస్కర్, రాజ్ వెడ్స్ రాంబాయి ఫేమ్ అఖిల్ ఉడ్డెమారి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా 'క్రేజీ కల్యాణం'. ఈ చిత్రాన్ని యారో సినిమాస్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నెం. 2గా ప్యాషనేట్ ప్రొడ్యూసర్ బూసమ్ జగన్ మోహన్ రెడ్డి నిర్మిస్తున్నారు. దర్శకుడు బద్రప్ప గాజుల రూపొందిస్తున్నారు. ఈ రోజు ఉగాది పండుగ సందర్భంగా 'క్రేజీ కల్యాణం' మూవీ నుంచి యంగ్ హీరో అఖిల్ రాజ్ ఉడ్డెమారి నటించిన ఉదయ్ క్యారెక్టర్ ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ పోస్టర్‌లో అఖిల్ రాజ్ ట్రెడిషనల్ వేర్‌లో హ్యాపీగా డ్యాన్స్ చేస్తూ కనిపిస్తున్నారు. పెళ్లి చుట్టూ సాగే ఆసక్తికరమైన కథతో కంప్లీట్ ఎంటర్‌టైన్మెంట్‌తో సాగే చిత్రమిది. తెలంగాణలోని పలు గ్రామీణ ప్రాంతాల్లో "క్రేజీ కల్యాణం" సినిమా చిత్రీకరణ జరిపారు. ఈ సినిమాకు సురేష్ బొబ్బిలి సంగీతాన్ని అందిస్తున్నారు.



# క్లాస్ దర్శకుడితో వైష్ణవ్ తేజ్ మూవీ

పంజా వైష్ణవ్ తేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఉప్పెన చిత్రంతో హీరోగా ఎంట్రీ ఇచ్చిన ఈ నటుడు మొదటి చిత్రంతోనే భారీ విజయాన్ని అందుకున్నాడు. ఈ సినిమా 100 కోట్లకు పైగా కలెక్షన్లు సాధించడంతో ఒక్కసారిగా ఈయన ఇండస్ట్రీ దృష్టిని ఆకర్షించాడు. మొదటి సినిమాతో వచ్చిన గుర్తింపు ఆ తర్వాత ఆయనకు రాలేదు. క్రిష్ దర్శకత్వంలో వచ్చిన కొండపొలం ఫెయిల్యూర్ అయింది. కానీ ప్రయోగాత్మక చిత్రంగా నిలిచింది. తర్వాత వచ్చిన ఫ్యామిలీ ఎంటర్టైనర్ రంగ రంగ వైభవంగా కూడా ప్రేక్షకులను పెద్దగా ఆకట్టుకోలేదు. ఇక చివరగా వచ్చిన మాస్ మూవీ ఆది కేశవ డిజాస్టర్‌గా నిలిచింది. వరుసగా మూడు ఫ్లాప్స్ రావడంతో వైష్ణవ్ తేజ్ నెక్స్ట్ ప్రాజెక్ట్‌పై ప్రేక్షకుల్లో ఆసక్తి పెరిగింది. ఇప్పటివరకు ఆయన కొత్త సినిమాపై స్పష్టమైన అప్‌డేట్స్ రాలేదు. తాజాగా ఈ యంగ్ హీరో నెక్స్ట్ మూవీకి సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. "35 చిన్న కథ కాదు" సినిమాతో ప్రశంసలు అందుకున్న నంద కిషోర్ ఏమాని దర్శకత్వంలో వైష్ణవ్ తేజ్ ఓ సినిమా చేసే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతం ఈ దర్శకుడు వైష్ణవ్ కోసం ప్రత్యేకంగా కథను సిద్ధం చేస్తున్నట్లు టాక్. అన్నీ అనుకున్నట్టు జరిగితే వీరి కాంబినేషన్‌లో ఓ మంచి ప్రాజెక్ట్ రావచ్చని సినీ వర్గాలు చెబుతున్నాయి.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com